తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గద్దం నారరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

ఆదివారం

1 డిసెంబర్ 2024

సంపుటి : 02


సంచిక : 167

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## చివరి దశకు సమగ్ర కుటుంబ సర్వే

- ఇళ్లకు తిరిగి వివరాలు సేకరిస్తున్న ఎన్యుమరేటర్లు
- వివరాలను రహస్యంగా ఉంచుతున్న అధికారులు

**తరంగాలుహైదరాబాద్,**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఉపాధి, విద్య, ఆర్థిక, రాజకీయ, కులగణన తుది దశకు చేరుకుంది. ఏ రోజుకు ఆ రోజు ఎన్యుమరేటర్లు ఇళ్లకు తిరిగి వివరాలు సేకరిస్తున్నారు.

-మిగతా 2 లో



## అంతరిక్ష రంగంలోనూ స్టార్టప్‌లదే జోరు

- భారత్ గణనీయమైన పురోగతి
- 431 విదేశీ ఉపగ్రహాలను ప్రయోగించాం
- ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ వెల్లడి

**తరంగాలున్యూఢిల్లీ,**

భారతదేశంలో అంతరిక్ష కార్యకలాపాలను ప్రోత్సహించడంలో ప్రైవేట్ రంగం, స్టార్టప్‌లు కీలక పాత్ర పోషిస్తాయని ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్

-మిగతా 2 లో



## టీజీపీఎస్సీ కి కొత్త చైర్మన్

టీజీఎస్సీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం

**హైదరాబాద్,తరంగాలు**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం నియమితులయ్యారు. ఈ మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదముద్ర వేశారు. ప్రస్తుతం టీజీపీఎస్సీ చైర్మన్‌గా ఎం. మహేందర్ రెడ్డి కొనసాగుతున్నారు. ఆయన పదవీకాలం డిసెంబర్ 3న ముగియనుంది. దీంతో కొత్త చైర్మన్ నియామకానికి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 20 వరకు దరఖాస్తులు

-మిగతా 2 లో



# రైతు రుణామాఫీ చేసిన చరిత్ర మాదే

- ఏడాదిలోనే 25 లక్షల రైతుల కుటుంబాలకు రుణమాఫీ
- రుణమాఫీపై చర్చకు కేసీఆర్, మోడీ సిద్ధమా?
- బోనస్ పైసలు పడుతుంటే వాళ్ల గుండెలు అదురుతున్నాయ్
- రైతులు సంతోషంగా ఉంటే బీఆర్ఎస్ నేతలకు నిద్రపట్టడంలేదు
- ఇంత పెద్ద ఎత్తున రుణమాఫీ చేసిన చరిత్ర ఎక్కడైనా ఉందా?
- మహబూబ్‌నగర్ రైతు పండుగ సభలో సిఎం రేవంత్ రెడ్డి

**మహబూబ్‌నగర్, తరంగాలు**

గత ప్రభుత్వం వడ్డీతో సహా రూ.లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులను మోసం చేసింది. కానీ, మా ప్రభుత్వం ఏడాదిలోనే 25 లక్షల రైతు

-మిగతా 2 లో

## మెట్రో ప్రయాణికులకు భారీ శుభవార్త

శీతాకాలంలో మెట్రోకు పెరిగిన ఆదరణ..

నేటి నుంచే మూడు నెలల కాలానికి ఆఫర్లు



**హైదరాబాద్,**

హైదరాబాద్‌లో మెట్రో రైలు సేవలు అందుబాటులోకి వచ్చిన తర్వాత ప్రజల ప్రయాణ విధానాల్లో గణనీయమైన

-మిగతా 2 లో



## ఏపీలో దంచికొడుతున్న భారీ వర్షాలు

- కాకినాడపై ఫెయింజల్ తుపాన్ ప్రభావం
- ఉప్పాడ తీరంపై తీవ్రం ప్రభావం
- పలు జిల్లాల్లో భారీ వర్షాలు
- కోత బారిన తీరప్రాంత గ్రామాలు
- అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచన
- అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష

**తరంగాలు అమరావతి,**

ఫెంగల్ తుపాను ప్రభావం ఆంధ్రప్రదేశ్‌పై స్పష్టంగా కనిపిస్తోంది. రాయలసీమ, కోస్తాంధ్రలో అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా.. నిన్న రాత్రి నుంచి నెల్లూరు, చిత్తూరు

-మిగతా 2 లో



## అరవింద్ కేజ్రీవాల్ పై గుర్తుతెలియని ద్రవంతో దాడి

- పాదయాత్రలో కేజ్రీవాల్ నడుస్తుండగా దాడి
- నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**తరంగాలు న్యూఢిల్లీ,**

ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌పై ఓ వ్యక్తి లిక్విడ్‌ను చల్లాడు. పాదయాత్రలో భాగంగా ప్రజల మధ్య నుంచి అభివాదం చేస్తూ కేజ్రీవాల్? నడుస్తుండగా ఈ ఘటన జరిగింది. దీనితో అక్కడ తీవ్రమైన అలజడి ఏర్పడింది.ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరిగే

-మిగతా 2 లో



## వాయు కాలుష్యం నుంచి తెరుకోని ఢిల్లీ

ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 349గా నమోదు

**ఢాకా,**

దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం కొనసాగుతోంది. దీనికి తోడు ఉష్ణోగ్రతలు కూడా పడిపోయాయి. దీంతో చలి తీవ్రతకు ఢిల్లీ వాసులు గజగజ వణికిపోతున్నారు. వరుసగా మూడోరోజు ఢిల్లీలో అత్యల్ప కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇవాళ 9.8 డిగ్రీల సెల్సియస్‌తో ఈ సీజన్‌లో రెండో అత్యల్ప కనిష్ట ఉష్ణోగ్రతలు

-మిగతా 2 లో

# రైతుబంధును శాశ్వతంగా బంద్ పెట్టే కుట్ర



- బీఆర్ఎస్ పాలనలో రైతులు కళకళలాడారు
- ఐక్యరాజ్యసమితి మెచ్చుకున్న పార్టీ బీఆర్ఎస్
- కేసీఆర్ సంక్షేమాలు ప్రజలు ఎన్నటికీ మరిచిపోరు
- మాజీ మంత్రి హరీశ్‌రావు

**తరంగాలు హైదరాబాద్,**

ఆనాడు కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలపై ఐక్యరాజ్య సమితిసాగుకు పెట్టుబడి సాయం అందించి రైతన్నకు భరోసా కల్పించిన రైతుబంధు పథకాన్ని శాశ్వతంగా బంద్ పెట్టే కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం తెర లేపడం సిగ్గుచేటని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావుఅన్నారు. రైతుబంధు కంటే సన్నాలకిచ్చే రూ.500 బోనసే మేలని రైతులు చెబుతున్నట్టు వ్యవసాయ శాఖ మంత్రి చెప్పడం శోచనీయమన్నారు. ప్రపంచంలో రైతుకు పెట్టుబడి సాయం అందించిన ఏకైక పథకం రైతుబంధు అని ఐక్యరాజ్య సమితి సైతం ప్రశంసించిందని గుర్తుచేశారు. అలాంటి గొప్ప పథకాన్ని ఒక ప్రణాళిక ప్రకారం రూపుమాపే ప్రయత్నం చేస్తుండడం దుర్మార్గమని విమర్శించారు.

-మిగతా 2 లో

## రాజకీయాలకు బ్రేక్ ఇచ్చిన కేటీఆర్..



**హైదరాబాద్: తరంగాలు**

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాజకీయాలకు బ్రేక్ ఇచ్చారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు . కొన్ని రోజులు రెస్ట్ మోడ్‌లోకి వెళ్లనున్నారు.

-మిగతా 2 లో

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI. TELTEL/2022/83463 Tharangalu Daily News Paper

# అంతరిక్ష రంగంలోనూ స్టార్టప్‌లదే జోరు

(మొదటి తరువాయి)

అన్నారు. వారి సహకారంతో గ్లోబల్ మార్కెట్‌లో దేశం మరింత వాటాను పొందగలదని ఆయన అభిప్రాయపడ్డారు. గ్లోబల్ మార్కెట్‌లో మరింత వాటాను కైవసం చేసుకునేందుకు భారత్ తన అంతరిక్ష కార్యకలాపాలను పెంచుకోవాలని చూస్తోంది. శుక్రవారం(నవంబర్ 29) కేరళ స్టార్టప్ మిషన్ నిర్వహించిన దేశ ఫ్లాగ్‌షిప్ స్టార్టప్ ఫెస్టివల్ హడిల్ గ్లోబల్ 2024లో 'ఇస్రో విజన్ భారత స్పేస్ టెక్ కంపెనీల పెరుగుదల' అనే అంశంపై ఆయన కీలక ఉపన్యాసం చేశారు. తిరువనంతపురంలో కేరళ స్టార్టప్ మిషన్ కార్యక్రమం 'హడిల్ గ్లోబల్ 2024'లో 'ఇస్రో విజన్ భారతదేశంలో అంతరిక్ష సాంకేతిక సంస్థల పెరుగుదల'పై ఎస్ సోమనాథ్ మాట్లాడుతూ, అంతరిక్ష శక్తిగా గుర్తించబడినప్పటికీ, ప్రపంచ వ్యాపారంలో భారతదేశం వాటా కేవలం రెండు మాత్రమే. శాతం అంటే 386 బిలియన్ %ఖూ% డాలర్లు. 2030 నాటికి 500 బిలియన్ డాలర్లకు, 2047 నాటికి 1,500 బిలియన్ డాలర్లకు పెంచాలని భారత్ యోచిస్తోందన్నారు. ప్రైవేట్ రంగానికి వాణిజ్య కార్యకలాపాలకు ఉన్న అవకాశాలను సూచిస్తూ, భారతదేశంలో కేవలం 15 కార్యాచరణ అంతరిక్ష ఉపగ్రహాలు మాత్రమే ఉన్నాయని, ఇది చాలా తక్కువ అని సోమనాథ్ అన్నారు. అంతరిక్ష సాంకేతికతలో భారత్‌కు ఉన్న నైపుణ్యం, పెరుగుతున్న ఉపగ్రహాల తయారీ కంపెనీల దృష్ట్యా కనీసం 500 ఉపగ్రహాలను అంతరిక్షంలో ఉంచగల సామర్థ్యం మన దేశానికి ఉందని సోమనాథ్ తెలిపారు. "ప్రస్తుత మార్కెట్‌లో అనేక ప్రైవేట్ సంస్థలు అభివృద్ధి చెందుతున్నాయి. ఇవి ఉపగ్రహాలను తయారు చేసి వాటిని కక్ష్యలో ఉంచగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ప్రైవేట్ 'లాంచ్‌ప్యాడ్‌లు' కూడా నిర్మిస్తున్నాయి. 2014లో అంతరిక్ష సంబంధిత స్టార్టప్‌లు ఒక్కటే ఉండగా, 2024 నాటికి ఈ సంఖ్య 250కి పైగా పెరిగింది. 2023లోనే స్పేస్ స్టార్టప్ విభాగంలో రూ.1,000 కోట్ల పెట్టుబడులు వచ్చాయని సోమనాథ్ తెలిపారు. పెద్ద కంపెనీలు ఇప్పుడు అంతరిక్ష రంగానికి చురుకుగా సహకరిస్తున్నాయని సోమనాథ్ KSUM విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారతదేశం అంతరిక్షంలో తన కార్యకలాపాలను ఇంటర్-ప్లానెటరీ అన్వేషణకు విస్తరించడంతో, భారతదేశం మానవ అంతరిక్ష యాత్ర కార్యక్రమం గగన్‌యాన్ , భారత అంతరిక్ష కేంద్రం వంటి భవిష్యత్ ప్రాజెక్టులు కూడా ప్రైవేట్-రంగం మధ్య సహకార ప్రయత్నాలుగా ఉంటాయని సోమనాథ్ తెలిపారు. చిన్న ఉపగ్రహాలు, జియోస్పేషియల్ సొల్యూషన్స్, కమ్యూనికేషన్ సిస్టమ్స్, ఆర్బిటల్ ట్రాన్స్‌ఫర్ వెహికల్స్ వంటి మరెన్నో రూపకల్పన, ప్రయోగాలలో ప్రైవేట్ రంగ ప్రమేయానికి అపారమైన అవకాశం ఉందని ఆయన అన్నారు. ఇస్రో ఇప్పటి వరకు 431 విదేశీ ఉపగ్రహాలను ప్రయోగించామని, అంతరిక్ష రంగంలో భారత్ గణనీయమైన పురోగతి సాధించిందని సోమనాథ్ పేర్కొన్నారు.

# రైతు రుణమాఫీ చేసిన చరిత్ర మాదే

(మొదటి తరువాయి)

కుటుంబాలకు రూ.21వేల కోట్ల రుణమాఫీ చేసింది. దేశంలో మరే రాష్ట్రం ఇంత రుణమాఫీ చేయలేదని చెప్పడం గర్వంగా ఉంది," అని వివరించారు. "రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే. ఇది దేశంలో మా ప్రత్యేకత," అని గుర్తు చేశారు. "ప్రధాని మోదీ, కేసీఆర్ ఎవరైనా ఈ స్థాయిలో రైతులకు చేయగలరా?" అని సవాల్ విసిరారు. రైతుల కోసం తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు దేశానికి ఆదర్శంగా ఉంటాయని రేవంత్ రెడ్డి అన్నారు. "రైతు పండుగ అంటే కేవలం ఓ కార్యక్రమం కాదు, ఇది ప్రజా ప్రభుత్వ సంకల్పాన్ని చూపిస్తుంది," సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రైతులకు భారీ శుభవార్త చెప్పారు. రైతుల అకౌంట్లో మరోసారి డబ్బులు జమ చేశారు. రైతుల కోసం నిజంగా కృషి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని రేవంత్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన రైతు పండుగ సభలో మాట్లాడిన రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ఇప్పటివరకు రూ.54 వేల కోట్లు ఖర్చు చేసిందని వెల్లడించారు. బోనస్ పైసలు పడుతుంటే బీఆర్ఎస్ వాళ్ల గుండెలు అదురుతున్నాయని పాలమూరు గడ్డ రైతుల వేదికగా అన్నారు. ప్రజాప్రభుత్వం 54వేల కోట్లు రైతుల కోసం ఖర్చు పెట్టిందని అన్నారు. రైతుపండగకు ఏర్పాట్లు చేసిన అధికారులకు అభినందనలు తెలియజేశారు. నవంబర్ 30కి దేశవ్యాప్తంగా ప్రాధాన్యత ఉందని చెప్పారు. 2023 నవంబర్ 30న రాష్ట్రంలో మార్పు కోరుకుంటూ దొరల గడీలను కూల్చడానికి ప్రజలు కాంగ్రెస్ కు ఓటు వేశారన్నారు. పాలమూరు బిడ్డగా రైతుల కష్టాలు ఎన్నో చూశానని, వలసలు పోతున్న బస్సులను చూసి ఆవేదన వ్యక్తం చేశానని చెప్పారు. వనపర్తిలో చదువుకుంటున్నప్పుడే ఏదో ఒకరోజు పాలమూరు బిడ్డకు అవకాశం వస్తుందని అనుకున్నట్టు చెప్పారు. బూర్గుల రామకృష్ణారావు తరవాత సరిగ్గా 70 సంవత్సరాల తరవాత మీ బిడ్డ కొండారెడ్డిపల్లి నుండి బయలుదేరి తెలంగాణ సీఎం అయ్యాడని అన్నారు. అనవసరమైన ఖర్చులు పెట్టడానికి ఈ అవకాశం రాలేదని అన్నారు. భట్టి విక్రమార్క సహా పార్టీలోని సీనియర్ నాయకులు పాలమూరు జిల్లా బిడ్డకు అవకాశం ఇవ్వాలని తనకు అవకాశం ఇచ్చారని అన్నారు. వాళ్లందరికీ పాలమూరు బిడ్డలు రుణపడి ఉంటారని చెప్పారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు ఏం చేశారో నా కంటే మీకే ఎక్కువ తెలుసు అని అన్నారు. కేసీఆర్ అప్పుడు వరి వేసుకుంటే ఉరే అని అన్నాడని విమర్శించారు. కానీ తాము వరి వేసుకుంటే రూ.500 బోనస్ ఇస్తున్నామని, ఆ పైసలు రైతుల ఖాతాల్లో పడుతుంటే బీఆర్ఎస్ నాయకుల గుండెలు అదురుతున్నాయని సీఎం సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతులు సంతోషంగా ఉంటే బీఆర్ఎస్ నేతలకు నిద్రపట్టడం లేదన్నారు. స్వతంత్ర భారతదేశంలో ఇంత పెద్ద ఎత్తున రుణమాఫీ చేసిన చరిత్ర ఉందా? అని ప్రశ్నించారు. రుణమాఫీపై చర్చకు కేసీఆర్, మోడీ సిద్ధమా? ఏడాదిలోనే 25 లక్షల రైతుల కుటుంబాలకు 21 వేల కోట్ల రుణమాఫీ చేసిన రాష్ట్రం ఉందా? రైతు రుణమాఫీ చేసిన చరిత్ర తమదేనని స్పష్టం చేశారు. కాళేశ్వరం కట్టిన అన్నడు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల చేపట్టిన అన్నాడు. కేవలం సాగునీటి ప్రాజెక్టుల కోసం లక్షా ఎనభైమూడు వేల కోట్లు ఖర్చు పెట్టాడన్నారు. కాళేశ్వరానికే లక్షా రెండువేల కోట్లు ఖర్చు చేశారన్నారు. అన్ని కోట్లు ఖర్చు చేసిన ప్రాజెక్టులు కుప్పకూలిపోయి చుక్కనీరు లిఫ్ట్ చేయకపోయినా కాంగ్రెస్ హయాంలో కట్టిన మంజీర, కోయిలసాగర్, శ్రీరాంసాగర్, ఎల్లంపల్లిలాంటి ప్రాజెక్టుల ద్వారా నీళ్లు ఇచ్చి ఈ సంవత్సరం లేకపోయినా 1 కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండించామని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరవాత ఈ స్థాయిలో ఎవరూ పండించలేదని చెప్పారు. పాలమూరును అభివృద్ధి చేస్తుంటే కేసీఆర్ కుటుంబం అడ్డుపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టులు కట్టాలన్నా, కంపెనీలు తీసుకురావాలన్నా వాళ్లు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. లగచర్లలో చిచ్చు పెట్టింది వాళ్లే అని చెప్పారు. బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మవద్దని లగచర్ల రైతులకు సూచించారు. నమ్మితే నష్టపోయేది మనమే అని చెప్పారు. కుట్రలను కుతంత్రాలను తిప్పికొట్టాలని అన్నారు. అధికారుల మీద దాడులు చేయాల్సి వస్తే శ్రీశైలం, సాగర్ కట్టేవాళ్లా? అని ప్రశ్నించారు. విపక్షాల ఉచ్చులో పడొద్దని, కుటుంబాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. కేసీఆర్, కేటీఆర్ పరిశ్రమలు అడ్డుకుని ఫాంహౌస్‌కు పోతారని, రైతు కష్టం నాకు తెలియదా? అని ఎమోషనల్ అయ్యారు. కొడంగల్‌లో పారిశ్రామిక పార్కులు నిర్మించి ఉద్యోగాలు తేవాలని అనుకున్నానని కానీ, లగచర్లలో గొడవ చేసి మంట పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రైతుబంధును శాశ్వతంగా బంద్ పెట్టే కుట్ర

(మొదటి తరువాయి)

రాష్ట్రంలో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తే 5,19,605 క్వింటాళ్ల సన్న వడ్లను క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేసినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ లెక్కన రైతులకు దక్కిన బోనస్ సుమారు రూ.26 కోట్లు మాత్రమేనని చెప్పారు. అదే రైతుబంధు కింద ఏడాదికి రూ.7500 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంటుందని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో చెప్పినట్లు ఎకరాకు రూ.15 వేలు చెల్లిస్తే ఇది ఇంకా ఎక్కువ అవుతుందని తెలిపారు. మరి రైతు బంధు కంటే, బోనస్ అందించడం రైతులకు మేలు ఎట్లవుతుందో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రాగానే రుణమాఫీ సగం మందికి చేసి, సగం మందికి మొండి చేయి చూపారని విమర్శించారు. ఆ తర్వాత అన్ని పంటలకు బోనస్ అని, చివరకు సన్నాళ్లకు మాత్రమే పరిమితం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు రైతుబంధును శాశ్వతంగా రద్దు చేసే ప్రయత్నం మొదలుపెట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతుబంధును బందు చేస్తారని కేసీఆర్ గారు ముందే హెచ్చరించారని గుర్తుచేశారు. అనుకున్నట్టే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తున్నదని చెప్పారు. రైతు భరోసా వస్తదని ఎదురుచూస్తున్న రైతులు, కౌలు రైతులు, ఉపాధి కూలీలు మోసపోయినట్లేనా అని ప్రశ్నించారు. రైతులను విజయవంతంగా మోసం చేసినందుకు రైతు పండుగ నిర్వహిస్తున్నావా రేవంత్ రెడ్డి అని నిలదీశారు.

## రాజకీయాలకు బ్రేక్ ఇచ్చిన కేటీఆర్..

(మొదటి తరువాయి)

ఈ విషయాన్ని ఆయనే ఎక్స్ వేదికగా తెలిపారు. ' నేను రీఫ్రెష్ కావాలనుకుంటున్నా. అందుకే కొన్ని రోజులు అన్ని కార్యకలాపాలకు దూరంగా ఉండాలనుకుంటున్నాను. నా రాజకీయ ప్రత్యర్థులు నన్ను మర్చిపోరని ఆశిస్తున్నాను.' అని ట్వీట్ చేశారు. ఈ పోస్ట్ చూసిన నెటిజన్స్ పలురకాలుగా స్పందిస్తూ కామెంట్లు చేస్తున్నారు.

## ఏపీలో దంచికొడుతున్న భారీ వర్షాలు

(మొదటి తరువాయి)

తిరుమలలో వర్షానికి తోడు ఈదురుగాలులు కూడా వీస్తున్నాయి. భక్తులు జాగ్రత్తలు తీసుకోవాలి అని టీటీడీ తెలిపింది. ఇక కొన్ని జిల్లాల్లో రైతులు ఆరబెట్టిన వరి ధాన్యం వానకు తడిసిపోయింది. దాంతో వారు ఆవేదన చెందుతున్నారు. సముద్ర తీరపు ప్రాంత మత్స్యకారులు, గ్రామస్థులు నిత్యం భయభ్రాంతులకు గురవుతున్నారు. ఎక్కడ తమ ఇళ్లు, భూములు సముద్రంలో కలిసి పోతాయోనని బెంబేలెత్తిపోతున్నారు. ఫెయింజల్ తుపాన్ ప్రభావం కాకినాడ జిల్లా యు కొత్తపల్లి మండలం ఉప్పాడ తీరంపై తీవ్రంగా చూపింది. గత రెండు రోజులుగా సముద్రంలోని పెను మార్పులు ఏర్పడి రాకాసి అలలు తీవ్ర ప్రభావం చూపాయి. కెరటాల తాకిడికి తీర ప్రాంత గ్రామాలు కోత బారిన పడ్డాయి. విద్యుత్ స్తంభాలు, గృహాలు, చెట్లు నేలకొరిగి సముద్రంలో కలిసిపోయాయి. బాధితులు నిలవడానికి నీడ లేక రోడ్డున పడ్డారు. ప్రధానంగా ఉప్పాడ, మాయాపట్నం సూరాడపేట, కోనపాపపేట గ్రామాలు కోత బారిన పడ్డాయి. నెల రోజుల వ్యవధిలో రెండు తుపాన్ల ప్రభావం తీర ప్రాంత గ్రామాలపై పడటంతో మత్స్యకార కుటుంబాలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నాయి. మరోవైపు నైరుతి బంగాళాఖాతంలో ఫెంగల్ తుపాను గంటకు 12 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతోంది. ప్రస్తుతం పుదుచ్చేరికి 150 కిలోమీటర్లు, చెన్నైకి 140 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైంది. సాయంత్రానికి తుపానుగా తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరి తీరాల వద్ద, కారైకాల్-మహాబలిపురం మధ్య పుదుచ్చేరి సమీపంలో తీరం దాటే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. ఈ ప్రభావంతో దక్షిణకోస్తా, రాయలసీమలో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వివరించింది. తిరుపతి, నెల్లూరు, ప్రకాశం జిల్లాల తీరం వెంబడి ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. 70 నుంచి 90 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాల్లో ఆకస్మిక వరదలకు అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ ప్రకటించింది. కాగా ఫెంగల్? తుపాన్?పై విపత్త నిర్వహణ శాఖ, జిల్లా కలెక్టర్లు, సీఎంఓ, రియల్ టైం గవర్నెన్స్ అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. అన్ని స్థాయిల్లో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు రియల్ టైంలో అంచనా వేసి అందుకనుగుణంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆర్టీజీ ద్వారా నిరంతర పర్యవేక్షణతో ప్రజలను అప్రమత్తం చేయాలని సీఎం పేర్కొన్నారు.

## చివరి దశకు సమగ్ర కుటుంబ సర్వే

(మొదటి తరువాయి)

అనంతరం వాటిని ఆన్‌లైన్లో పొందుపరుస్తున్నారు. అలాగే ఇళ్లలో లేని వారికి ఫోన్ చేసి మరీ వివరాలు సేకరిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం నిబంధన ప్రకారం సర్వే చేస్తున్నారు. గ్రామాల్లో ఉండి నగరంలో సెటిల్ అయిన వారు సైతం ఇక్కడే తమ వివరాలను ఇస్తున్నారు. అందుకు సంబంధించిన ధ్రువ పత్రాలను అందిస్తున్నారు. మ్మడి మెదక్ జిల్లాలో ఐదు పట్టణాలు, 26 గ్రామీణ మండలాలు ఉన్నాయి. ఈ కుటుంబాల వివరాలను సర్వే చేసేందుకు బ్లాకులుగా విభజించారు. ఒక్కో ఎన్యుమరేటర్‌కు 150 నుంచి 175 వరకు కుటుంబాలను కేటాయించి వివరాలు సేకరించే పనిని ఇచ్చారు. కేటాయించిన ప్రకారం ఎన్యుమరేటర్లు వివరాల సేకరించారు. నవంబర్? 6న సర్వే ప్రారంభం కాగా 8వ తేదీ వరకు కుటుంబాలను గుర్తించి గృహాలకు స్టిక్కర్లు అంటించారు. అనంతరం ఇంటింటి సర్వే చేపట్టారు. ఓ వైపు సర్వే కొనసాగుతుండగానే మరో వైపు సేకరించిన సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో డేటా ఎంట్రీ చేసే పనిని ఆపరేటర్లు మొదలు పెట్టారు. ప్యూటర్లు ఎక్కువగా ఉన్న ఇతర కార్యాలయాలు, పాఠశాలల్లోనూ సర్వే డేటా నమోదు ప్రక్రియ చేస్తున్నారు. డేటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తగా నమోదు చేయాలని అధికారులు సూచనలు చేస్తున్నారు. ఎంపీడీవోలు, తహసీల్దార్లతో పాటు ఇతర అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారు. సర్వే వివరాలు బయటకు వెళ్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టారు. వివరాలు బయటకి వెళ్లకుండా రహస్యంగా ఉంచుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వేకు సంబంధించిన వివరాల నమోదు 70% పైగా పూర్తి అయింది. మరో 3 రోజుల్లో సర్వే ఎంట్రీ పూర్తి చేయనున్నారు.

## అరవింద్ కేజ్రీవాల్ పై గుర్తుతెలియని ద్రవంతో దాడి

(మొదటి తరువాయి)

అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో మాలవీయ నగర్‌లో పాదయాత్ర చేస్తున్న కేజ్రీవాల్‌పై ఒక వ్యక్తి గుర్తు తెలియని ద్రవాన్ని చిమ్మడం కలకలం సృష్టించింది. అయితే వెంటనే అప్రమత్తమైన కేజ్రీవాల్ భద్రతాసిబ్బంది ఆ వ్యక్తిని వెనక్కిలాగేశారు. కోపంతో కేజ్రీవాల్ అభిమానులు అతడిపై దాడిచేశారు. నిందితుడిని కొట్టుకుంటూ కేజ్రీవాల్‌కు దూరంగా తీసుకెళ్లారు. పోలీసులు వెంటనే ఓ తాడుతో కేజ్రీవాల్ చుట్టూ భద్రతావలయంగా ఏర్పడ్డారు. అయితే కేజ్రీవాల్?పై లిక్విడ్ అటాక్? చేసిన నిందితుడు అదే ప్రాంతానికి చెందినవాడని సమాచారం. ఢిల్లీలో శాంతిభద్రతలు కేంద్రహోం శాఖ పరిధిలో ఉంటాయి. తాజా ఘటన నేపథ్యంలో బీజేపీపై ఆప్ పార్టీ తీవ్రంగా మండిపడింది. దేశ రాజధానిలో ఒక మాజీ ముఖ్యమంత్రికే భద్రత లేనప్పుడు, ఇక సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించింది. ఢిల్లీలో శాంతిభద్రతలు క్షీణించాయని ధ్వజమెత్తింది.

## వాయు కాలుష్యం నుంచి తెరుకోని ఢిల్లీ

(మొదటి తరువాయి)

నమోదయ్యాయి. ఇక ఢిల్లీలో గాలినాణ్యత చాలా పేలవమైన కేటగిరీలో నమోదైంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. శనివారం ఉదయం 7 గంటల ప్రాంతంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 349గా నమోదైంది. అలిపూర్‌లో 351, బురారీ క్రాసింగ్ వద్ద 351, డీటీయూ వద్ద 377, ఐటీవో ప్రాంతంలో 328గా ఏక్యూఐ లెవల్స్ నమోదయ్యాయి. వాయు కాలుష్యంతోపాటు ఢిల్లీని పొగమంచు కమ్మేసింది. కన్నాట్ ప్రాంతం, ఇండియా గేట్, ఆనంద్ విహార్ ప్రాంతాలను దట్టమైన పొగమంచు కమ్మేసింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## టీజీపీఎస్సీ కి కొత్త చైర్మన్

(మొదటి తరువాయి)

స్వీకరించింది. మొత్తం 45 అప్లికేషన్లు రాగా అందులో రిటైర్డ్ ఐఏఎస్‌లు, వివిధ వర్సిటీలకు చెందిన ప్రొఫసర్లు కూడా ఉన్నారు. వారిలో బుర్రా వెంకటేశంను ఎంపిక చేసిన ప్రభుత్వం.. నియామక ఆమోదం కోసం ఫైలును రాజ్‌భవన్‌కు పంపించింది. దీంతో శనివారం ఉదయం ఆ ఫైలుపై గవర్నర్ సంతకం చేశారు. దీంతో మరో నాలుగేండ్ల సర్వీస్ ఉన్నప్పటికీ.. ముందుగానే స్వచ్ఛంద పదవీ విరమణ చేయనున్నారు. డిసెంబర్ 2న టీజీపీఎస్సీ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకోనున్నారు. 2030 వరకు ఆ పదవిలో కొనసాగనున్నారు. కాగా, 1995 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన బుర్రా వెంకటేశం ఆ ఏడాది యూపీఎస్సీ ఫలితాల్లో జాతీయ స్థాయిలో 15వ ర్యాంకు, ఉమ్మడి ఏపీలో మ్నెదటి ర్యాంకు సాధించాడు. వివిధ జిల్లాలో అడిషనల్ కలెక్టర్‌గా, కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పేద కుటుంబంలో పుట్టి.. తన ఏడవ ఏటనే తండ్రిని కోల్పోయారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, ట్యూషన్లు చెబుతూ ఎంతో కష్టపడి సివిల్స్ సాధించారు. 2019లో 'సెల్ఫ్ ఆఫ్ సక్సెస్' పేరుతో ఆయన ఇంగ్లిష్‌లో ఓ పుస్తకాన్ని రచించారు.

## మెట్రో ప్రయాణికులకు భారీ శుభవార్త

(మొదటి తరువాయి)

మార్పు వచ్చింది. ట్రాఫిక్‌కి అంతరాయం లేకుండా, వేగవంతమైన రవాణా అందించాలనే లక్ష్యంతో ఎల్ అండ్ టీ సంస్థ ఈ మెట్రో ప్రాజెక్టును ప్రారంభించింది. మొదటి నుంచే మెట్రో రైలు సేవలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభించింది. అయితే, మెట్రో ప్రయాణీకుల సంఖ్య పెరుగుతున్నా, హైదరాబాద్ ట్రాఫిక్ సమస్య మాత్రం తగ్గడం లేదు. ఆఫీసులకు వెళ్లే వారు శీతాకాలంలో రోడ్డు ట్రాఫిక్ సమస్యలను తగ్గించుకోవడంలో మెట్రోను ఆశ్రయిస్తున్నారు. మెట్రోలో ప్రయాణం తక్కువ ఖర్చుతో పాటు ట్రాఫిక్ సమస్య నుంచి ఉపశమనం అందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తోంది. ఈ నేపథ్యంలో, రెగ్యులర్ మెట్రో ప్రయాణికులను మరింత ప్రోత్సహించేందుకు ఎల్ అండ్ టీ మెట్రో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. డిసెంబర్ 1 నుండి ఫిబ్రవరి 28 వరకు, మూడు నెలల కాలానికి ప్రయాణాలను ఆధారంగా తీసుకొని ప్రయాణికులకు ప్లాటినం, గోల్డ్, సిల్వర్ బ్యాండ్లు అందించనున్నట్లు అధికారులు ప్రకటించారు. 51 ట్రిప్పుల కన్నా ఎక్కువగా ప్రయాణించిన వారికి ప్లాటినం బ్యాండ్ అందజేస్తారు. 36-50 ట్రిప్పుల మధ్య ప్రయాణిస్తే గోల్డ్ బ్యాండ్ ఇస్తారు. 21-35 ట్రిప్పుల ప్రయాణానికి సిల్వర్ బ్యాండ్ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా మెట్రో ప్రయాణాన్ని ప్రజల రోజువారీ జీవితంలో భాగం చేయడమే ఎల్ అండ్ టీ సంస్థ ముఖ్య ఉద్దేశ్యం.

# విద్యార్థుల ప్రాణాలు పోతున్న పట్టించుకోనీ ముఖ్యమంత్రి అధికారులు..

**-రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం**




**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 30(తరంగాలు):** విద్యార్థుల ప్రాణాలు పోతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులు పట్టించుకోవడంలేదని వేములపల్లి మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్ అన్నారు. శనివారం రాష్ట్ర వ్యాప్త ప్రభుత్వ పాఠశాల బంద్ లో భాగంగా మిర్యాలగూడ పట్టణ కేంద్రంలోని పాఠశాలలు బంద్ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత నెల రోజుల నుండి ఫుడ్ ఫాయిజన్ తో విద్యార్థుల ప్రాణాలు పోతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకుండా దొడ్డు బియ్యంతో నాసిరకమైన కూరగాయలతో భోజనం పెడుతున్నారన్నారు. గురుకులసంక్షేమ హాస్టల్లు, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాపితంగా విద్యార్థులు ఫుడ్ ఫయిజాన్ తో అస్వస్థకు గురవుతున్నారు. వరుస ఘటనలపై ముఖ్యమంత్రి బాధ్యత వహించాలి అలాగే ఫుడ్ ఫాయిజన్ తో మృతి చెందిన విద్యార్థుల మృతి కూడా ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు తక్షణమే ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల మధ్యాహ్న భోజనం మెనూ పెంచాలని. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్ ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి న్యూమన్ ఎస్ఎఫ్ఐ నాయకులు అనిల్ అఖిల్ బన్నీ బిస్మిల్లా సూర్య సైదులు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ తరంగాలు** నిరుపేదల పాలిట సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరంలా మారిందని అనారోగ్యం ఉన్న ప్రతి ఒక్కరూ సీఎం రిలీఫ్ ఫండ్ వినియోగించుకోవాలని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందిన బి.వెంకటమ్మ, ఎన్.రాధికలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 51,000/-, 40,000/- చెక్కులను ఇద్దరికి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తన నివాసంలో అందించారు. ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ లకు భాదిత మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని పలు కాలనీలకు చెందిన ప్రజలు, నాయకులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై వినతులు అందజేశారు. ఆయా సమస్యలు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. పలువురు పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బొబ్బ రంగారావు, దుగ్యాల సాయిప్రసాద్, రామచంద్ర రెడ్డి, ప్రవీణ్, రంగారావు, నవీన్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, బండి సాయి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు రగ్గులు,గీజర్లు ఏర్పాటు చేయాలి...

**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బీసీ నేత లింగంగౌడ్ విజ్ఞప్తి**



**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 30(తరంగాలు):** చలికాలంను దృష్టిలో పెట్టుకొని సంక్షేమ హాస్టల్లో చదువుకునే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రగ్గులు,స్వెటర్లు పంపిణీ చేయాలని గ్రీజర్లు ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. స్థానిక బీసీ బాలికల వసతి గృహంలో విద్యార్థులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వసతి గృహ విద్యార్థులు చలికి గజగజ వణికిపోతున్నారని చాలాచోట్ల విద్యార్థులకు దుప్పట్లు ఇంకా పంపిణీ చేయలేదని గత సంవత్సరం ఇచ్చిన వాటితోనే సర్దుకుంటున్నారని అవి కూడా నాణ్యతలేనివేనని అన్నారు. చలి ఎక్కువగా ఉన్నందున విద్యార్థులకు రగ్గులు స్వెటర్లు పంపిణీ చేయాలి. అంతేగాకుండా ఉదయం చల్లని నీటితో స్నానం చేయాలంటే విద్యార్థులు చలికి గజ గజ వణికిపోతున్నారని రాష్ట్ర ప్రభుత్వం గీజర్లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసుకుట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి బాలికల వసతి గృహ సంక్షేమ శాఖ అధికారి కవిత హాస్టల్ విద్యార్థినులు పాల్గొన్నారు.

## రైతులతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసిన మాజీ సర్పంచ్ కుల్ల మోహన్ రావు



**జఫర్గడ్ నవంబర్30(తరంగాలు):** మండల కేంద్రం లోని వడ్డెగూడెం ఎస్సి కాలనీ చెందిన కొందరి రైతుల భూములు పట్ట కాలేనందున మాజీ సర్పంచ్ కుల్ల మోహన్ రావు సంప్రదించగా భూమి పట్టవిషయం గురించి ఈరోజు రైతులతో కలిసి కడియం శ్రీహరిని కలవడం జరిగింది వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఆర్డీవో మాట్లాడి రైతుల సమస్యలు త్వరలోనే పరిషరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు తాటికాయల రాజేందర్ మాజీ ఎంపీటీసీ తాటికాయల ఎల్లయ్య మార్కెట్ డైరెక్టర్ ఇల్లంధల బాబు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఇల్లందల మొగిలి కుల్ల రాజు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హలో బీసీ చలో ఢిల్లీ...డిసెంబర్ 5,6న.....

**-బీసీ సంక్షేమ సంఘం మహిళా కార్యదర్శి బంటు కవిత, కో- ఠ కన్వీనర్లు -దాసరాజు జయరాజు మరియు చేగొండి మురళి యాదవ్.**



**మిర్యాలగూడ ఆర్సీ 30 నవంబర్,(తరంగాలు):** మిర్యాలగూడ పట్టణంలో శనివారం నాడు కేఎల్ఎన్ కాలేజీలో బీసీ సంక్షేమ సంఘం మహిళా కార్యదర్శి బంటు కవిత ఆధ్వర్యంలో బీసీ జేఏసీ నాయకులు,విద్యార్థులు, అధ్యాపకులతో డిసెంబర్ 5, 6న, ఢిల్లీలో జరగబోవు బిసి మహా గర్జన సదస్సును విజయవంతం చేయాలని బీసీ ప్రజానీకాన్ని కోరుతూ పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా బీసీ జేఏసీ కో- కన్వీనర్ లు దాసరాజు జయరాజు మరియు చేగొండి మురళీ యాదవ్ తో పాటుగా బీసీ నాయకులు మరియు టిడిపి నాయకులు చవల వెంకటేశ్వర్లు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి



**కేసముద్రం,నవంబర్ 30, (తరంగాలు)** కేసముద్రం మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఈరోజు కేసముద్రం పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద అమరులకు నివాళి అర్పించి,నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు చాగంటి కిషన్ మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులందరినీ ప్రభుత్వం తరపున స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించి సత్కరించాలని,తెలంగాణ ఉద్యమంలో అమరులైన ఉద్యమకారుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు. 10 లక్షల పరిహారం అందించి ఆదుకోవాలని,ప్రభుత్వం ద్వారా గుర్తించిన ఉద్యమకారులకు మండల కేంద్రంలో 250 చదరపు గజాల నివాస స్థలము కేటాయించి,డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేయాలన్నారు.నెలకు 25 వేల రూపాయలు పింఛన్ అందించాలని,అర్హత గల ఉద్యమకారులకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని,ఉద్యమకారులందరికీ ప్రభుత్వ ధ్రువీకరణ పత్రం మరియు గుర్తింపు కార్డులు అందించాలని,ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం కార్య నిర్వాహక అధ్యక్షులు మాంకాల కట్టమల్లు,ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్, కోశాధికారి దామరకొండ ప్రవీణ్ కుమార్,విద్యార్థి,యువజన జెఏసి పూర్వ కన్వీనర్ దండు శ్రీనివాస్,చిట్యాల వీరన్న,బాలు మోహన్,వేం నరసింహారెడ్డి,సోమారపు వెంకటయ్య,జనిగల కొమురయ్య,జనిగల పరమేశ్వర్,వంగాల అశోక్ ,బర్ల చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## బాక్సింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన శ్రీ చరణ్‌కు డీఎస్పీ రాజశేఖర్ రాజు సత్కారం



**మిర్యాలగూడ ఆర్సీ,నవంబర్ 30(తరంగాలు):** హైదరాబాద్‌లోని రైల్వే మిక్స్ హై స్కూల్ ప్రాంగణంలో నవంబర్ 22 నుంచి 24వ తేదీ వరకు జరిగిన తెలంగాణ స్టేట్ ఎస్జీఎఫ్ అండర్ 19 బాక్సింగ్ టోర్నమెంట్‌లో మిర్యాలగూడకు చెందిన పసుపులేటి శ్రీ చరణ్ గోల్డ్ మెడల్ సాధించి తన ప్రతిభతో రాష్ట్రాన్ని గర్వించజేశాడు. ఈ సందర్భంగా మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు తన కార్యాలయంలో శ్రీ చరణ్‌ను మరియు ఆయన కోచ్ ఈ రవీందర్‌ను శాలువాలతో సత్కరించి అభినందించారు. డీఎస్పీ రాజశేఖర్ రాజు మాట్లాడుతూ, శ్రీ చరణ్ వంటి యువ క్రీడాకారులు కష్టపడి సాధించిన ప్రతిభ తెలంగాణ క్రీడా రంగానికి మానవాళి సందేశంగా నిలుస్తుంది. మీ కృషి మరింత మంది యువతను క్రీడల వైపు అని అన్నారు. కోచ్ ఈ రవీందర్ మాట్లాడుతూ, శ్రీ చరణ్ కృషి, పట్టుదల వల్లే ఈ విజయం సాధ్యమైంది. అతని భవిష్యత్తులో ఇంకా ఎన్నో మెడల్స్ రావాలని ఆశిస్తున్నాను అని తెలిపారు. కోచ్: ఈ రవీందర్ ఫోన్: 9959196986 ఈ విజయం మిర్యాలగూడ యువతలో క్రీడలపై ఆసక్తిని పెంపొందించి, భవిష్యత్తులో వారి విజయాలకు ప్రేరణగా నిలుస్తుంది.

## ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఆర్థిక సహాయం



**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 30(తరంగాలు):** అనుముల మండలం అనుముల గ్రామం రజక సామాజికవర్గానికి చెందిన అయితరాజు నాగరాజు గడ్డి కట్టల మిషన్ లో ప్రమాదవశాత్తు చేయిపడి ఆస్పత్రి పాలవ్వగా ఎడమచేయి తీసేశారు. అనుముల మండలానికి చెందిన ఫౌండేషన్ సభ్యులు చింతకాయల అంజి, కొండపల్లి సైదులు మరియూ కడమంచి నగేష్ ల ద్వారా విషయం తెలుసుకున్న ధర్మ రక్షా ఫౌండేషన్ అధ్యక్షులు అనుముల నవీన్ కుమార్ ఫౌండేషన్ సభ్యుల సహకారంతో వైద్య ఖర్చుల నిమిత్తం వారి కుటుంబానికి 5000రూ ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ, ధర్మ రక్షా ఫౌండేషన్ నియోజకవర్గంలోని నిరుపేదలకు అండగా ఉంటుందని, భవిష్యత్ లో మరిన్ని సామాజిక కార్యక్రమాలతో ముందుకెళ్తామని, మీ అందరి సహాయ సహకారాలు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షులు చింతకాయల అంజి, సహ కార్యదర్శి కొండపల్లి సైదులు, గోగు వెంకన్న, కోశాధికారి కడమంచి నగేష్, త్రిపురారం మండల అధ్యక్షులు ధనావత్ గోవింద్ నాయక్, ప్రధాన కార్యదర్శి ధనావత్ లచ్చు నాయక్ మరియూ అనుముల కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల్లో కన్నా అన్నదానం మిన్న



**జఫర్గడ్ నవంబర్ 30(తరంగాలు):** అన్ని దానంలో కన్నా అన్నదానం మిన్నా అని ఆర్యవైశ్యులు అన్నారు మండలకేంద్రమైన జఫర్గడ్ లో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం మండల ఆర్యవైశ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధ్భంగా ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు మాట్లాడుచూ నెలకు తల్లిదండ్రులు జ్ఞాపకాలు అమావాస్య రోజున ప్రతినెలలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించాలనిమండల ఆర్యవైశ్యులు నిర్ణయించుకున్నట్లు వారు తెలిపారు. ఆర్యవైశ్యులు అంటేనే సేవా రంగంలో ఎంతో ముందు వరుసలో ఉంటారని ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రవణ్ కుమార్ ఆర్యవైశ్య సంఘం నాయకులు దాంశెట్టి రామయ్య దాంశెట్టి సోమేశ్వర్,బోనగిరి నాగరాజు, బిల్దే హరి శంకర్,పూర్ణచంద్ర, దొడ్డ రాజు, పట్టురి రవి,అంచురి ప్రశాంత్,పాల్గొన్నారు.

# ప్రజాపాలన విజయోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**



**వరంగల్,30 డిసెంబర్(తరంగాలు):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవాలను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. శనివారం కలెక్టరేట్ లో జిల్లా అటవీ శాఖ అధికారి అనుజ్ అగర్వాల్ జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ విజయలక్ష్మి లతో కలిసి కలెక్టర్ అధికారులతో డిసెంబర్ 1 నుండి 9వ తేది వరకు ప్రజాపాలన విజయోత్సవాల నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజాపాలన విజయోత్సవాలలో ప్రజాప్రతినిధులను భాగస్వాములు చేస్తూ ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఆయా శాఖల అధికారులకు కేటాయించిన తేదీల్లో ప్రణాళికాబద్ధంగా వారి శాఖల ద్వారా కార్యక్రమాలను నిర్వహించి రోజువారీ నివేదికల డాక్యుమెంటరి సమర్పించాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలను, జంక్షన్లను విద్యుద్ధీకరించాలని అన్నారు. ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పై ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. డిసెంబర్ 1 న తెలంగాణ ప్రజా ప్రభుత్వం సంవత్సరంలో సాధించిన లక్ష్యాలపై విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక,ఉన్నత, ఇంటర్మీడియట్, డిగ్రీ స్థాయిల్లో వకృత్వా,వ్యాసరచన పోటీలు,క్రీడల శాఖ ద్వారా 2కె రన్ నిర్వహించాలని అన్నారు. డిసెంబర్ 2న ఉచిత ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, డిసెంబర్ 3న జిల్లాలోని జిడబ్ల్యూ ఎంసీ, నర్సంపేట, వర్ధన్నపేట,మునిసిపాలిటీ లలో అర్బన్ డే ఘనంగా నిర్వహిస్తూ పారిశుధ్య కార్మికులకు సన్మానం,ఆరోగ్య శిబరాలు,గార్బేజ్ వల్నేరబుల్ పాయింట్స్ వద్ద రంగోలి, కార్మికులకు పిపిఈ కిట్లు అందజేయాలని,అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం జరుగుతుందని అన్నారు. డిసెంబర్ 4న అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం,పర్యావరణ పరిరక్షణకు గ్రీన్ వాక్ నిర్వహించాలని అన్నారు. డిసెంబర్ 5న ఇందిరా మహిళ శక్తి కాంటీన్ లను ప్రారంభించాలని,మహిళా సంఘాలలో చర్చ నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.

# కార్యకర్తలు పార్టీ కోసం కష్టపడితే పదవులు అవే వస్తాయి

**-అర్హత గల ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందుతాయి**

**-కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం**

**పినపాక ఆర్ సి /తరంగాలు**

కాంగ్రెస్ ప్రభుత్వం ధనిక,పేద అనే భేదం చూడని పార్టీ అని,పార్టీ కోసం కష్టపడే కార్యకర్తను చూస్తుందని పినపాక మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామనాథం అన్నారు. శనివారం ఆయన కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ హైదరాబాద్ గాంధీ భవన్ లో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ రాష్ట్ర అధ్యక్షుడు రాచమల్ల సిద్దేశ్వర్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంకు జిల్లా డిసిసి అధ్యక్షులు పోడెం వీరయ్య,పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశానుసారం పినపాక మండలం నుండి హాజరై మాట్లాడామని తెలిపారు . ఎంతోకాలంగా పార్టీని నమ్ముకొని నిరుపేద కుటుంబం నుండి వచ్చిన తనను పార్టీకి మండల అధ్యక్షుడిగా చేసిందని, అది ఒక కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని తెలిపారు. గత ప్రభుత్వం డబ్బు ఉన్నవారికి, అగ్ర కులాల వారికి పెద్ద పీట వేస్తుండే అని, కానీ కాంగ్రెస్



ప్రభుత్వం పార్టీ కోసం కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలకి పదవులు దక్కేలా చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో డబ్బులు ఉంటే పనులు, పదవులు రావు అని కష్టపడాలి అని తెలిపారు. సంక్షేమ పథకాలలో లబ్ధి పొందడం కోసం ఎవరూ కూడా నాకు ఎమ్మెల్యే, మంత్రి తెలుసు డబ్బులు ఇస్తే పదవి ఇప్పిస్తా అంటే ఎవరు నమ్మొద్దు అని అర్హత గల ప్రతి పేదవాడికి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందుతాయి అన్నారు. కార్యకర్తలు పార్టీ కోసం కష్టపడాలని పదవులు అవే వస్తాయని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్ల పెంపు పై మరియు స్థానిక సంస్థల బలోపేతంపై అదే విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలోపేతంపై ఆయన మాట్లాడారు. వరిసాగు విస్తీర్ణంలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిచిందన్నారు. రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకునేందుకు గతంలో ఎన్నో ఇబ్బందులు పడే వారిని కానీ ఈ సారి గతం కంటే ఎక్కువ కొనుగోలు కేంద్రాలను ఈ సారి కాంగ్రెస్ సర్కారు ఏర్పాటు చేసిందన్నారు. రైతులు ధాన్యం అమ్మి నెలల కొద్దీ ఎదురు చూడకుండా డబ్బులు వేగంగా చెల్లించి రికార్డు సృష్టించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగాల రైతులకు ఒకే సారి రూ. 2 లక్షల వరకు పంట రుణాలుమాఫీ చేసిందన్నారు. ఈ ఏడాదిలో రైతులకు ఇచ్చే ఉచిత విద్యుత్తు కోసం ప్రభుత్వం రూ. 10,444 కోట్లు సబ్సిడీగా చెల్లించిందన్నారు. అలాగే మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, డబల్ బెడ్ రూమ్ ఇల్లులు, గృహ జ్యోతి సైతం మంజూరు చేసినట్లు తెలిపారు. పార్టీలకతీతంగా సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రుల సారథ్యంలో భద్రాద్రి జిల్లాలో ప్రతి పేదవాడికి ఈ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు.

## అభిషేక్ లక్ష్మి కిరాణం షాప్ ను ప్రారంభించిన చిలువేరు సమ్మిగౌడ్





**కేసముద్రం, నవంబర్ 30, (తరంగాలు)** కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సమీపంలో వేల్పుల మరియ-యాకయ్య దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అభిషేక్ లక్ష్మి కిరాణం నూతన షాపును సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సరసమైన ధరలకే నాణ్యమైన వస్తువులు ఇచ్చుట లభిస్తాయని ఈ అవకాశాన్ని గ్రామంలోని ప్రజలందరూ సద్వినియోగపరుచుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సమ్మె గౌడ్ ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నర్సయ్య, ఎర్రం శెట్టి అశోక్,బబ్బురు ఉప్పలయ్య,మోడం రాజు,ఎస్కె జానీ,వెలుగొండ కరుణాకర్, బత్తుల నరేష్,బిర్రు సుదర్శన్,గుండాల కృష్ణస్వామి, భద్రయ్య, ఎండి సైదులు,గంధం వెంకన్న,గంధసిరి యాదగిరి, వేల్పుగొండ అశోక్,వేముల నవీన్, లాజరు,గుర్రాల భద్రయ్య,గంధం సంతోష్,శ్రీనివాస్,సురేష్,యాకయ్య, కంచకట్టయ్య,కొండేటి కళాధర్,పబ్బతి ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ యూనిఫారాన్ని ధరిస్తున్నందుకు మనమందరం గర్వపడాలి

**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**



**వరంగల్ ప్రతినిధి, 30నవంబర్(తరంగాలు):** పోలీస్ ఉద్యోగంలో చేరి ఖాకీ యూనిఫారాన్ని ధరిస్తునందుకు మనమందరం గర్వపడాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ నూతన పోలీస్ కానిస్టేబుళ్ళకు సూచించారు. తొమ్మిది నెలలు పూర్తిచేసుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించేందుకుగాను నూతనంగా బాధ్యతలు చేపట్టిన 578 పోలీస్ కానిస్టేబుళ్ళతో వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం సమావేశమయ్యారు. ఇటీవల వివిధ పోలీస్ శిక్షణ కేంద్రాల్లో శిక్షణ పూర్తి చేసుకున్న 376 మంది సివిల్ కానిస్టేబుళ్ళు ఇందులో పురుషులు 244 మంది కాగా, 123 మంది మహిళా పోలీస్ కానిస్టేబుళ్ళు వున్నారు. అలాగే శిక్షణ పూర్తి చేసిన వారిలో ఆర్మూడు రిజర్వ్ విభాగానికి చెందిన మొత్తం 211 మందిలో 168 పరుషులు కాగా,43 మంది మహిళ ఆర్మూడ్ రిజర్వ్ కానిస్టేబుళ్లు వున్నారు. ఈ సందర్బంగా 376 మంది సివిల్ పోలీస్ కానిస్టేబుళ్ళకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్లకు కేటాయిస్తు వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో సెంట్రల్ జోన్ పరిధిలో 145 మంది కానిస్టేబుళు ళ్ళ,వెస్ట్జోన్కు 119 మంది,ఈస్ట్ జోన్ పరిధిలో 68 కానిస్టేబుళ్ళు కాగా,మరో ఐదుగురు కానిస్టేబుళ్ళను ఇతర విభాగాలకు కేటాయించడం జరిగింది. నూతన పోలీస్ కానిస్టేబుళ్ళను ఉద్యేశిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించే అవకాశం కేవలం పోలీసులకు మాత్రమే సాధ్యమని,ఈ పోలీస్ ఉద్యోగం ద్వారా ప్రజలకు మంచి చేయడం ద్వారా మీపై ప్రజలకు గౌరవ మర్యాదలు పెరగడంతో పాటు,మీకు ఆత్మ సంతృప్తి కలుగుతుందని,మీరు నిర్వర్తించే విధులతో సమాజంలో భరోసా కలిగితే పోలీసులు కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయని,విధి నిర్వహణలో ఎన్నిఒతిళ్ళు వచ్చినా కంగారు పడకుండా ఓర్పు, సహనంతో విధులు నిర్వహించాలి. శాఖ పరమైన ఎలాంటి సమస్యలు



వుంటే అధికారుల దృష్టికి తీసుకవస్తే వాటిని అధికారులు పరిష్కరిస్తారని పోలీస్ కమిషనర్ నూతన కానిస్టేబుళ్ళకు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు డిసిపిలు రవి,సురేష్ కుమార్, ఏ.ఓ రామకృష్ణ,ఏసిపి అనంతయ్య,ఆర్.ఐలు స్పర్జన్‌రాజ్, శ్రీనివాస్, శ్రీధర్, పరిపాలన సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## కిష్టంపేటలో డీసీఎంస్ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం




**చెన్నూర్, నవంబర్ 30. (తరంగాలు):** మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలంలోని కిష్టంపేటలో ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గ్రామ రైతులు వినియోగించుకోవాలని కోరారు. చెన్నూర్ మండలంలోని, కిష్టంపేట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి తెలిపారు. దళారులను నమ్మి కిష్టంపేట రైతులు మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని విక్రయించుకొని, మద్దతు ధర పొందాలని మూల రాజిరెడ్డి అన్నారు. సన్న రకం వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 500 బోనస్ ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంస్ కొనుగోలు కేంద్రం సెంటర్ ఇంచార్జ్ మేడ రోహన్ రెడ్డి, మేడ ఇందిరా, గ్రామ రైతులు ప్రభకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మేడ రవీందర్ రెడ్డి, మేడ తిరుపతి రెడ్డి, మేడ హనుమంత్ రెడ్డి, జిల్లెల్ల మల్లారెడ్డి, బండం మహేష్ రెడ్డి, చెతేలి సమ్మిరెడ్డి, బొమ్మ కృష్ణ రెడ్డి, బొమ్మ జగన్మోహన్ రెడ్డి, బుర్ర కృష్ణ గౌడ్, బొమ్మ రవీందర్ రెడ్డి, జిల్లెల్ల పోషిరెడ్డి, చల్ల రాంరెడ్డి, జాడి శ్రావణ్, గజేల్ల రాజేష్, తెప్పల శేఖర్, ముంజం బొందయ్య, రాజా సమయ్య, ముంజం హనుమంత్, ముంజం పోసం, బైరి రమేష్, రాగుల తిరుపతి, బొమ్మ భాస్కర్, ఐతు రాంరెడ్డి, మరియు తదితులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper

# కాంగ్రెస్ విజయోత్సవాలకు దీటుగా బిజెపి నిరసన కార్యక్రమాలు

**-బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి**



**వర్ధన్నపేట ప్రతినిధి, 30నవంబర్ (తరంగాలు):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవాల పేరుతో ప్రభుత్వం జరుపుతున్న కార్యక్రమాలకు దీటుగా భారతీయ జనతా పార్టీ నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఒకటో తేదీ నుంచి 5వ తేదీ వరకు చేపడుతున్న నిరసన కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని ఆరు గ్యారెంటీలకు పేరుతో ప్రజలను నిండా ముంచిందని మహేందర్ రెడ్డి ఆరోపించారు. వారు ప్రారంభించిన పథకాల్లో ఇప్పటివరకు ఏ ఒక్క పథకం కూడా సక్రమంగా అమలు కావడం లేదని,గ్యాస్ సబ్సిడీ పేరుతో మహిళలను మోసం చేశారని ఏ ఒక్క మహిళకు గ్యాస్ సబ్సిడీ డబ్బులు వారి అకౌంట్లో మళ్లీ జమ కావడం లేదని,ఈ అంశంపై గ్యాస్ డీలర్లను కూడా సంప్రదించిన వారు కూడా మాకు ఎటువంటి సంబంధం లేదు ప్రభుత్వాన్ని సంప్రదించమని చెప్తా ఉన్నారు.అలాగే గృహ లక్ష్మీ పథకం ద్వారా ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్తున్న ప్రభుత్వం మొదట రెండు మూడు నెలలు జీరో బిల్లులు అందించి తరువాత బిల్లులు అందిస్తున్నారు.ఇలా ప్రభుత్వం అన్ని పథకాల్లో ప్రజల్ని మోసం చేసుకుంటూ పోతుంది తప్ప ఏ ఒక్క పథకాన్ని సక్రమంగా అమలు చేయని విధానం వల్ల నిరసన కార్యక్రమాలు చేపట్టాలని రాష్ట్ర పార్టీ నిర్ణయించడంతో రేపటి నుంచి నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా అధికార ప్రతినిధి మహేందర్ రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు.రుణమాఫీ పేరుతో అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తామన్న ప్రభుత్వం కొంతమందికి రుణమాఫీ చేసి చేతులు దులుపుకుందన్నారు. వానకాలం పంట రైతు భరోసా అందించకుండా రైతులను మోసం చేసిందని మహేందర్ రెడ్డి ఆరోపించారు. మహిళలకు 2500 పెన్షన్ అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు ఆ పథకం అమలు పరచకుండా మహిళలను కూడా మోసం చేసిందని ఆసరా పెన్షన్ దారులకు 4000 రూపాయలు పెన్షన్ అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ అమలు పరచకుండా రాష్ట్ర ప్రజలందరికీ మోసం చేసిందని మహేందర్ రెడ్డి ఆరోపించారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే ఎన్నో హామీలను గుప్పించి ఎన్నికల్లో గెలిచి ఇప్పటివరకు ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని మహేందర్ రెడ్డి అన్నారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు నిరందిస్తామని చెప్పిన ఎమ్మెల్యే ఇప్పటివరకు అటువంటి కార్యక్రమం చేపట్టలేదని, ఆకేరు వాగుపై చెక్ డ్యామ్ పునరుద్ధరణ శాశ్వతంగా చేపట్టకుండా తాత్కాలిక మరమ్మతులు చేసి చేతులు దులుపుకున్నారని అదేవిధంగా వర్ధన్నపేట కోనారెడ్డి చెరువు ఆక్రమణకు గురి అవుతున్న వారిపై చర్యలు తీసుకోకుండా నిద్ర మత్తులో ఉన్నారని అందువల్ల నిరసన కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు న్యాయం జరిగే వరకు ప్రభుత్వంపై పోరాటం చేస్తామని అన్నారు.

# హనుమాన్ పేట నుండి అవంతిపురం వరకు పాదయాత్ర

**-హిందూ ఐక్యత కోసం సంకీర్తనలు**


**మిర్యాలగూడ ఆర్సీ, నవంబరు30(తరంగాలు):** హనుమాన్ పేట శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం నుండి అవంతిపురం శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు పాదయాత్రగా హిందూ ధర్మ పరిరక్షణకు నడుచుకుంటూ నగర సంకీర్తనలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పాదయాత్రను హనుమాన్ పేట రామాలయం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్బంగా కమిటీ కార్యదర్శి కూరపాటి సాంబశివరావు మాట్లాడుతూ, దేశంలో హిందువులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ, హిందూ శక్తి ఐక్యత కోసం ప్రయత్నిస్తున్నామని తెలిపారు. సనాతన ధర్మం, దేవతల ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం కలిగించేందుకు రామాలయం వేదికగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.ఇస్కాన్ కృష్ణదాస్ అక్రమ అరెస్టను వెంటనే రద్దు చేయాలని, బంగ్లాదేశ్ ప్రభుత్వం హిందూ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చిలుకూరి శ్యామ్,




లక్ష్మినారాయణ, కుప్పాల సబ్బారావు, దేవేందర్, లక్ష్మి, శివప్రసాద్, కుప్పల శ్రీను, సునీత, రమణ, కుమారి, ధనలక్ష్మి, జాహ్నవి రామలక్ష్మి, దాచేపల్లి మురళి, మల్లయ్య, సత్యం నరసింహారావు పాల్గొన్నారు.హిందూ సమాజం ఐక్యతను బలోపేతం చేయడమే ఈ పాదయాత్ర ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

## విద్యార్థిని, విద్యార్థులకు దుప్పట్లు (బ్లాంకెట్లు) మరియు స్వెటర్స్ పంపిణీ చేయాలి

**-జుమ్మిడి గోపాల్ ఎన్ ఎస్ ఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డిమాండ్**



**చెన్నూర్, నవంబర్ 30. (తరంగాలు):** చలి తీవ్రత పెరుగుతున్న దృశ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి గురుకులాలు, కస్తూరిబా, సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ఉంటున్నటువంటి. విద్యార్థిని, విద్యార్థులకు స్వెటర్స్ మరియు దుప్పట్లు బ్లాంకెట్లు పంపిణీ చేయాలని, ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిడి గోపాల్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కోరారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ఎస్ సిఎస్ టి బీసీ మరియు కస్తూర్భ గురుకులలో చదువుతున్న విద్యార్థులకు చలి తీవ్రత పెరుగుతున్న తరుణంలో, ప్రతి హాస్టల్లో కిటికీలు, వెంటిలేటర్ లు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనపర్తి యువరాజ్, దుర్గం సంతోష్, జాడి నరేందర్, విశ్వనాథ్, గోదారి రమేశ్, కొండగుర్ల శ్రీనివాస్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిర్ణయం పట్ల ట్రస్మ హర్షం

**-ట్రాస్మా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నాగరాజు,పట్టణ ఫేజ్-2 అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి**



**మిర్యాలగూడ ఆర్సీ,నవంబర్ 30(తరంగాలు):** మిర్యాలగూడ పదవతరగతి పబ్లిక్ పరీక్షలలో ఇంటర్నల్ మార్కులు కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటం పట్ల ట్రాస్మా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీరామకవచం నాగరాజు, ట్రాస్మా పట్టణ ఫేజ్ -2 అధ్యక్షులు కందుల మధుసూదన్ రెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో మానసిక ఒత్తిడి తగ్గటానికి గ్రేడింగ్ విధానాన్ని కొనసాగించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. కొద్దిరోజుల క్రితం విద్యార్థులకు ఇంటర్నల్ తీసివేయబడినది' గ్రేడింగ్ సిస్టం కూడా తీసివేయబడినదని ప్రభుత్వం ప్రకటించడంతో, విద్యార్థులు అయోమయానికి గురయ్యారు. మరల ప్రభుత్వం ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని ఈ విద్యా సంవత్సరం పాత విధానంతోనే 80 శాతం థీరి, 20% ఇంటర్నల్ మార్కులు ఉంటాయని ప్రకటించింది. ప్రభుత్వం పాత నిర్ణయాన్ని ప్రకటించడంతో విద్యార్థులకు మానసిక ఒత్తిడి తగ్గి, ఉత్సాహంతో పరీక్షలలో మంచి గ్రేడ్లు సాధించడానికి అవకాశం ఉంటుందన్నారు.

# ప్రతీ పల్లెలో కాషాయ జెండా ఎగరవేస్తాం

**-దూట రాజ్ కుమార్, బీజేపీ జైపూర్ మండల అధ్యక్షుడు**

**చెన్నూర్, నవంబర్ 30. (తరంగాలు):** జైపూర్ మండలంలోని కుందారం, వేలాల, పౌనూర్ గ్రామాల బీజేపీ బూత్ అధ్యక్షులను జైపూర్ మండల ఎలక్షన్ నాయకుడు పానుగంటి మధు చేతుల మీదుగా నియామకం చేసినట్లు బీజేపీ జైపూర్ మండల



అధ్యక్షుడు దూట రాజ్ కుమార్ తెలిపారు. భారత ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వానికి ప్రజలు ఆకర్షితులై పల్లె పల్లెలో తమను ఆదరిస్తున్నారని, రానున్న స్థానిక ఎన్నికల్లో జైపూర్ మండలంలోని ప్రతీ పల్లెలో బీజేపీ కాషాయ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని రాజ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేముల తిరుపతి గౌడ్, సెగ్గం సంతోష్, తన్ని రాజన్న, పళ్ళికొండ వెంకటేష్, మెరిమిడి గణేష్, కొండమూరి మహేందర్, మేడగొని రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చెన్నూర్ లో ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు



**చెన్నూర్, నవంబర్ 30. (తరంగాలు):** చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి గారి పుట్టినరోజును పురస్కరించుకొని, చెన్నూర్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నందు కేక్ కట్ చేయడం జరిగింది. అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ.. బడుగు వర్గాల ఆశాజ్యోతి, చెన్నూరు నియోజకవర్గంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న వివేక్ వెంకటస్వామి, అని అన్నారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజమల్ల గౌడ్ టౌన్ అధ్యక్షులు చెన్న సూర్యనారాయణ, మండల అధ్యక్షులు ముత్యాల బాపగౌడ్, కోటపల్లి మండల అధ్యక్షులు మహేష్ ప్రసాద్ తివారి, చెన్నూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జాడి రాజేందర్, మరియు సీనియర్ నాయకులు నాగరాజు, శ్రీధర్, ఖలీల్, అన్వర్, మహేష్, కమలాకర్, ప్రేమ్ చంద్, సుకెందర్, సర్వేష్, విశాల్, జనగామ శ్రీనివాస్, పోచం, శ్రావణ్, సంజయ్, దుర్గం రాజబాపు, తిరుపతి, మహిళా నాయకులు మల్లక్క, మరియు సీనియర్ పట్టణ కాంగ్రెస్ నాయకులు, మండల గ్రామ యూత్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ కాలేరు యాదగిరి,తాహశీల్దార్ ఎర్రయ్య






**కేసముద్రం, నవంబర్ 30,( తరంగాలు)** కల్వల మోడల్ స్కూల్ ను కేసముద్రం విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి,తహసిల్దార్ ఎం.ఎర్రయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ,మెనూ,నిల్వ ఉన్న బియ్యం బస్తాలను పరిశీలించి, మధ్యాహ్న భోజన పదార్థాల శుభ్రతపై,వంట వారికి, ప్రధానోపాధ్యాయులకు తగు సూచనలు అందించారు. అలాగే విద్యార్థినుల వసతి గృహాన్ని సందర్శించి వంటగదిలో పరిశుభ్రత గురించి,అలాగే మెనూ ప్రకారం టైం కు ఆహార పదార్థాలు అందించాలని విద్యార్థినుల ఆహారం పట్ల అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నవీన్ కుమార్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 2న ప్రజాపాలన విజయోత్సవాలు

**-నగరప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**



**వరంగల్, 30 నవంబర్(తరంగాలు):** రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాలు డిసెంబర్ 2 తేదీన ఘనంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ డాక్టర్ సత్య శారదా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.వరంగల్ నగరంలోని ఖిలా వరంగల్ మధ్య కోట కీర్తి తోరణాల ప్రాంగణంలో (డిసెంబర్ 2న) సాయంత్రం 5.00 గంటలకు అలేఖ్య రాష్ట్ర కళా బృందంచే జయ జయహే ప్రజాపాలన పేరుతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలు,సాధించిన విజయాలను వివిధ కళారూపాల్లో ప్రదర్శిస్తారని వివరించారు.అధిక సంఖ్యలో నగరప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

# వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సోదరుని మృతి పట్ల సంతాపం

**రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్,డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సోదరుడు వాల్యా నాయక్ ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. కొత్తగూడెం లక్ష్మీదేవిపల్లి మండలం ఎదురుగడ్డలో ఎమ్మెల్యే స్వగృహంలో డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు ఎమ్మెల్యే రాందాస్ నాయకుని కలిసి సోదరుని మృతి పట్ల సంతాపం తెలిపారు. వాల్యా నాయక్ కుమారుడు,జిల్లా సర్పంచ్ సంఘం మాజీ అధ్యక్షులు మాలోత్ బలరాం ను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వై.వెంకటేశ్వరరావు,మాలోత్ కోటి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ జన్మదిన పురస్కరించుకొని చెద్దర్లు స్వీట్స్ పంపిణీ..



**కేసముద్రం, నవంబర్ 30, (తరంగాలు)**
మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలో చైతన్య నగర్ కాలనీలో వృద్ధులకు మహిళలకు బని శెట్టి లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని వృద్ధులకు మహిళలకు యాచకులకు దుప్పట్లు చెద్దర్లు శనివారం పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమం పీపుల్స్ డెవలప్మెంట్ సర్వీస్ సొసైటీ పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జరగగా నిర్వాహకులు బనిశెట్టి వెంకటేష్ విజయ లు మాట్లాడుతూ పుట్టినరోజు పెళ్లిరోజు లు ఇలా నిరుపేదలకు తమకు తోచిన దాంట్లో కొంచెం సహాయం చేయడం ఆశీర్వాదకరంగా ఉంటుందని దేవుని దయ ప్రజల దీవెన కూడా ఉంటాయని అన్నారు నేటి యువత కేకులు కట్ చేసి దుర్వేసనలకు పాల్పడుతూ డబ్బులు ఖర్చు పెడుతూ తమ జీవితాలను ,డబ్బును, వృధా చేస్తున్నాయని చెడిపోతున్నారని, నేటి యువత రేపటి భారతదేశ దేశ భవిష్యత్తుకు మూల స్తంభాలు అని అన్నారు ప్రతి ఒక్కరు తోచిన దాంట్లో నిరుపేదలకు తోటి వారికి సహాయం అందించాలని అన్నారు మా కుమారుడు బనిశెట్టి లోకేష్ జన్మదిన ని ఇలా మీ మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉంద ని ప్రజల దయ దేవుని దీవెన నాకు ఉంటే ప్రపంచమంతా సేవా కార్యక్రమాలు చేపడతామని వారు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పాస్టర్ వల్లందాస్ సుధాకర్ ఆగే సతీష్ తదితరులు పాల్గొన్నారు

# దిగజారుడు కుల రాజకీయాలు చేయవద్దని హెచ్చరించిన బెల్లంపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య

**-నేతకాని కులం వేరు, మాల కులం వేరు**



**చెన్నూర్, నవంబర్ 30. (తరంగాలు):**
నేతకానీ మహర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, స్థానిక ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో, బెల్లంపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య గారు మాట్లాడూతూ.. మేము అంబెద్కర్ వారసులం. నేతకాని కులం వేరు, మాల కులం వేరు, డిసెంబర్1వ తేదిన జరిగే మాలల సింహ గర్జన హైదరబాద్ లో జరిగే సమవేశానికి నేతకాని కులస్తులకు ఎలాంటి సంబంధంలేదు. మాలల మీటింగ్ కు సంబంధించిన పోస్టర్ లో నేతకాని కులానికి చెందిన బెల్లంపల్లి నియోజకవర్గ మాజీ శాసన సభ్యుడైన దుర్గం చిన్నయ్య, అను నాది అలాగే పెద్దపల్లి పార్లమెంట్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత ఫోటోలను వాడడం సరైనది కాదు. మా అనుమతి లేకుండా వేయడం సరైన పద్దతి కాదు. ఈ విషయాన్ని పెద్దపల్లి పార్లమెంట్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత గారు కూడా ఖండించడం జరిగింది. మాలల సింహగర్జనకు నేతకాని కులస్తులు హాజరు కావద్దని బెల్లంపల్లి మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య తెలిపారు.

**"రాష్ట్ర అధ్యక్షులు దుర్గం.రాజేష్ మాట్లాడుతూ.."**
చెన్నూరు, బెల్లంపల్లి శాసనసభ నియోజకవర్గాలు, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం 3 నియోజకవర్గాలు ఎస్సి రిజర్వుడు లో మాలలో ఉన్న వేరే ఇతర నాయకులకు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ కాకా వెంకటస్వామి కుటుంబానికి పట్ల కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వడం పట్ల ఆత్మవిమర్శన చేసుకోవాలి. గడ్డం.వివేక్ గారు ఎన్నోసార్లు పార్టీ మారిన కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చినప్పటికీ వారి గెలుపులో నేతకాని ల కృషి ఉందని వివేక్ వెంకటస్వామి గారికి గుర్తు చేస్తున్నాము. నేతకాని కులస్తులను రాజకీయంగా ఆర్థికంగా, సామాజికంగా, ఎదగకుండా అనగా తొక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు దుర్గం రాజేష్, స్టీరింగ్ కమిటీ చైర్మన్ దుర్గం నరసయ్య, పొలిటి బ్యూరో చైర్మన్ సెగ్గం రాజేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కెమెరా ప్రకాష్, అధికార ప్రతినిధి గొల్ల రాజమల్లు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కామెర శ్రీనివాస్, నేతకాని యువజన రాష్ట్ర అధ్యక్షుడు అనపర్తి యువరాజ్, ప్రధాన కార్యదర్శి దుర్గం సంతోష్, నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జిమ్మిడి గోపాల్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు సునర్కర్ రాంబాబు, మహిళా అధ్యక్షురాలు కామెర అనూష, అధికార ప్రతినిధి కొండగొర్ల శ్రీనివాస్, జుమ్మిడి, లక్ష్మి జిల్లా మహిళా కార్యదర్శి, విగ్నేష్ దూట శేషగిరి, దుర్గం విశ్వనాథ్, దుర్గం నగేష్, బెంబడి గురువయ్య, జాడి నరేందర్, జాడి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# అశోక్ నగర్, శ్రీనివాస్ నగర్ రెసిడెన్షియల్ హాస్టల్స్ లో ఆకస్మిక తనిఖీలు..





**మిర్యాలగూడ ఆర్సీ,నవంబర్ 30(తరంగాలు):**
సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం ఉదయం మిర్యాలగూడలోని అశోక్ నగర్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీ (గర్ల్స్) మరియు శ్రీనివాస్ నగర్ మహాత్మ జ్యోతిరావు పూలే బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్ లో అధికారుల బృందం ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది.ఈ తనిఖీలలో మిర్యాలగూడ ఎమ్మార్వో, డి.ఎస్.పి రాజశేఖర్ రాజు, మిర్యాలగూడ టూ టౌన్ ఇన్స్పెక్టర్ పి.నాగార్జున, జిల్లా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు. హాస్టల్ గదులు, పరిసరాలను సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులతో సమావేశమై వారి



సమస్యలను తెలుసుకున్నారు.విద్యార్థులు తమ సమస్యల్ని అధికారులు దృష్టికి తీసుకురావడంతో వెంటనే సంబంధిత చర్యలు తీసుకునేలా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. హాస్టల్ శుభ్రత, భోజనాల నాణ్యత, ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

**-పరిశీలనలో గుర్తించిన అంశాలు**

హాస్టల్ గదుల శుభ్రత గురించి విద్యార్థుల అభ్యంతరాలు.
భోజనాల నాణ్యత, హాస్టల్ నిర్వహణ లోపాలపై చర్చ.
విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించి తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారుల దృష్టి.
ఈ తనిఖీలకు సంబంధించి పూర్తి నివేదిక త్వరలో అధికారులు సబ్ కలెక్టర్ కి అందజేయనున్నారు.

# వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం

**-విద్యార్థుల ప్రాణాలతో చెలగాట మాడితే ప్రభుత్వ పతనం తప్పదు**
**-ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఫుడ్ ఫాయిజన్ ఘటనలకు,విద్యార్థుల మరణాలకు రాష్ట్ర ప్రభుత్వానిదే బాధ్యత**
**-ఎస్ఎఫ్ఐ,ఏఐఎస్ఎఫ్, పి.డి.ఎస్.యు వామపక్ష విద్యార్థి సంఘాలు**




**హన్మకొండ ప్రతినిధి నవంబర్ 30 (తరంగాలు)**
ప్రభుత్వ పాఠశాలలు,గురుకుల రెసిడెన్షియల్స్,కేజీబీవీ, హాస్టల్స్ లలో నాసిరకం, కలుషిత భోజనాలు పెడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నదని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.శనివారం వామపక్ష విద్యార్థి సంఘాల"రాష్ట్రవ్యాప్త ప్రభుత్వ పాఠశాలల బంద్" పిలుపులో భాగంగా హన్మకొండ జిల్లా కేంద్రంలో ఎ.ఐ.ఎస్.ఎఫ్, ఎస్.ఎఫ్.ఐ, పి.డి.ఎస్.యు. వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో "ప్రభుత్వ పాఠశాలల్లో తరగతులు బహిష్కరించి,బంద్" నిర్వహించారు.ఈ సందర్భంగా హన్మకొండలోని సుబేదారి హైస్కూల్ వద్ద జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఊట్కూరి ప్రణీత్, పి.డి.ఎస్.యు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. నరసింహారావు,ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్, లు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా హాస్టల్ విద్యార్థుల ఫుడ్ పాయిజన్ ఘటనలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని, ఫుడ్ పాయిజన్ వలన మరణించిన విద్యార్థుల కుటుంబాలకు న్యాయం చేయాలని, ఫుడ్ పాయిజన్ ఘటనలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జి చే సమగ్ర విచారణ జరిపించాలని, డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర పాలన పూర్తయినప్పటికీ నేటికీ విద్యాశాఖ మంత్రిని నియమించక పోవడం సిగ్గుచేటని తీవ్రంగా ధ్వజమెత్తారు. దళిత,గిరిజన,బడుగు,బలహీన వర్గాల పేద విద్యార్థులు చదువుకునే పాఠశాలలలో, హాస్టల్స్ లలో అనేక సమస్యలు తాండవిస్తుంటే సంబంధిత అధికారులు,రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.పెంచిన మెస్,కాస్మోటిక్ చార్జీలను వెంటనే అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి సరిపడా ఎక్కువ నిధులు కేటాయించాలని, ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న వర్కర్ల యొక్క పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని, మెనూ పాటించని హాస్టల్ వార్డెన్, పాఠశాల ఏజెన్సీల పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పాఠశాలలు, గురుకుల రెసిడెన్షియల్స్, కేజీబీవీ, సంక్షేమ హాస్టల్స్ లను సంబంధిత అధికారులు,మంత్రులు నిరంతరం పర్యవేక్షించాలని,లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమించి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్షులు స్టాలిన్,జిల్లా నాయకులు అరుణ్ వినయ్,రాజకుమార్,జస్వంత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు శ్రీపతి వినయ్,కుంటి పవన్,వి. అఖిల్, పి.డి.ఎస్.యు.జిల్లా నాయకులు వంశీ,పృథ్వీరాజ్, వినయ్,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అటెండర్ సూదుల సమ్మయ్య పదవి విరమణ మహోత్సవం

**-దంపతులను సన్మానించిన తహసిల్దార్ ముప్పు కృష్ణ.**



**నల్లబెల్లి,నవంబర్ 30(తరంగాలు):**
నల్లబెల్లి మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో సుదీర్ఘకాలం అటెండర్ గా విధులు నిర్వహించిన సూదుల సమ్మయ్య పదవి విరమణ పొందారు.శనివారం నల్లబెల్లి తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పదవీ విరమణ మహోత్సవ కార్యక్రమానికి నల్లబెల్లి తహసీల్దార్ ముప్పు కృష్ణ,నర్సంపేట తహసీల్దార్ బి రాజేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూదుల సమ్మయ్య సుదీర్ఘకాలం రెవిన్యూ వ్యవస్థలో ఎన్నో సేవలందిస్తూ..ఆఫీస్ లో అంకిత భావంతో పని చేస్తు.. అధికారులకు,ప్రజలకు నిజాయితీగా సేవలు అందిచడం జరిగిందని అన్నారు.ఈ పదవి విరమణ తర్వాత వారి కుటుంబంతో భవిష్యత్తులో ఆయురారోగ్యాలతో ప్రశాంతంగా జీవించాలని ఆకాంక్షించారు.అనంతరం సూదుల సమ్మయ్య దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యాలయ రెవెన్యూ అధికారులు,నల్లబెల్లి పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్,రేషన్ డీలర్లు వివిధ మండలాల రెవిన్యూ అధికారులు, నల్లబెల్లి గ్రామ నాయకులు,వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజం పట్ల ప్రతి ఒక్కరూ భాధ్యతతో పనిచేయాలి





-పోలీస్ కమిషనర్ సునీల్ దత్

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం : జిల్లాకు ఎంపికై తొమ్మిది నెలల శిక్షణ పూర్తి చెసుకొని ఖమ్మం కమిషనరేట్ కు రిపోర్ట్ చేసిన159 మంది సివిల్ ,ఏఆర్ ట్రైనీ కానిస్టేబుళ్లతో పోలీస్ కమిషనర్ సమావేశం అయ్యారు.పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జరిగిని ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ....విద్యవంతులైన మీరందరూ చక్కని నిర్ణయంతో పోలీస్ శాఖ ను ఎంచుకొని సేవ చేసేందుకు పోలీస్ ఉద్యోగం చేరి తొమ్మిది నెలల కఠోర శిక్షణ పూర్తి చేసుకొని.. విధుల్లో చేరుతున్న కానిస్టేబుళ్లకు ముందుగా అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. నేరాల నియంత్రణ కోసం ప్రస్తుత పరిస్థితులలో అనేక సవాల్ పోలీసుల ముందు వున్నాయని గతంలో కంటే భిన్నంగా పోలిసింగ్ లో చాల మార్పులు వచ్చాయని అన్నారు. అందుకు అనుగుణంగా శిక్షణలో తర్ఫీదు పొంది వచ్చిన ట్రైనీ కానిస్టేబుళ్లు సమర్ధవంతంగా ఎదుర్కోనేందుకు సిద్ధంగా వుండాలని అన్నారు.ముఖ్యంగా పోలీస్ శాఖలో వృత్తిపరంగా, వ్యక్తిగతంగా కూడా ఎల్లప్పుడూ క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. విధినిర్వహణలో ధైర్యంగా, నీతి నిజాయితీగా వ్యవహరించాలని అన్నారు. శిక్షణ సమయంలో అలవర్చుకున్న క్రమశిక్షణను రాబోయే రోజుల్లో కూడా అనుసరించాలని సూచించారు.అప్పగించిన భాధ్యతలు ఎలాంటి ఆరోపణలు లేకుండా సక్రమంగా సద్వినియోగం చేసుకొవాలని సూచించారు. ప్రధానంగా ప్రజల రక్షణ మన భాధ్యత అని,వారి హక్కులను, ఆత్మగౌరవం భగం కలగకుండా ప్రజా సంబంధాలు మెరుగుపరుచుకోవాలని అన్నారు.నిత్యం పని వత్తిడి, ప్రతికూల పరిస్థితులలో భాధ్యతలు నిర్వహించాల్సి వుంటుంది కాబట్టి మంచి ప్రవర్తనను కలిగి ప్రజలకు సేవలందించాలని సూచించారు.శాంతి భద్రతల పరిరక్షణ కోసం నిబద్ధతతో విధులు నిర్వర్తించి పోలీసు శాఖకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని అకాంక్షించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాద్ రావు,ఏసీపీ సాంబరాజు, నర్సయ్య పాల్గొన్నారు.

# అమెరికాలో కాల్పుల్లో ఖమ్మం జిల్లా విద్యార్థి మృతి

-విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో వాకబు చేసిన లోక్ సభ సభ్యులు రఘురాం రెడ్డి



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం: అమెరికాలో తుపాకీ తూటాలకు ఖమ్మం జిల్లా విద్యార్థి బలి అవడం పట్ల ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఖమ్మం అర్బన్ మండలం రామన్నపేటకు చెందిన నూకారపు కోటేశ్వరరావు కుమారుడైన నూకారపు సాయి తేజ.. భారత కాలమాన ప్రకారం శనివారం తెల్లవారుజామున దుండగుల కాల్పుల్లో మృతి చెందిన దుర్ఘటన తెలుసుకొని తీవ్ర సంతాపం ప్రకటించారు. నగరంలోని రాపర్తి నగర్ లో నివాసం ఉంటున్న మృతుడి కుటుంబ సభ్యులను ఫోన్లో పరామర్శించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ ద్వారా ఫోన్లో విద్యార్థి తండ్రి నూకారపు కోటేశ్వర రావు తో ఎంపీ మాట్లాడి.. వివరాలు తెలుసుకున్నారు. ఎంఎస్ చదివేందుకు నాలుగు నెలల కిందటే అమెరికా వెళ్లాడని.. ఇప్పుడు ఇంతటి ఘోరం జరిగిందని అతను కన్నీరు మున్నీరవగా.. ధైర్యంగా ఉండాలంటూ ఎంపీ ఓదార్చారు. మృతుడి కుటుంబ సభ్యులందరికీ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అమెరికాలో ఉన్న సాయి తేజ మృతదేహాన్ని భారతదేశానికి తీసుకొచ్చే ఏర్పాట్లు చేస్తున్నారు.

# 107.32 శాతం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తి

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

-సర్వే చేసిన ఎన్యుమరేటర్ల ఆధ్వర్యంలో డేటా ఎంట్రీ



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం : ఖమ్మం జిల్లాలో శుక్రవారం తో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తయిందని,జిల్లాలో 107.32 శాతం సర్వే జరిపినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.గ్రామీణ ప్రాంతంలో 3 లక్షల 51 వేల 238 ఇళ్లకు గాను 3 లక్షల 80 వేల 616 ఇళ్లు సర్వే చేసి 108.36 శాతం పూర్తి చేసినట్లు, అలాగే పట్టణ ప్రాంతలో ఒక లక్ష 20 వేల 231 ఇళ్లకు గాను ఒక లక్ష 25 వేల 354 ఇళ్లు సర్వే చేసి 104.26 శాతం సర్వే పూర్తి చేసినట్లు తెలిపారు.ఖమ్మం జిల్లాలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కలిపి 4 లక్షల 71 వేల 469 హౌస్ లిస్టింగ్ చేసి మొత్తం 5 లక్షల 5 వేల 970 ఇండ్ల సర్వే చేసి 107.32 శాతం సర్వే పూర్తి చేయడం జరిగిందని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసే ప్రక్రియ జరుగుతున్నట్లు, జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 70 శాతం వరకు వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయడం జరిగిందని అన్నారు.సర్వే చేసిన ఎన్యుమరేటర్ల ఆధ్వర్యంలో డేటా ఎంట్రీ ప్రక్రియ జరుగుతుందని,సర్వే చేసిన ఎన్యుమరేటర్ పక్కన ఉండి ఆ వివరాలను ఆన్ లైన్ లో డేటా ఎంట్రీ ఆపరేటర్ చే నమోదు చేయిస్తున్నారని,ఎటువంటి పొరపాట్లు లేకుండా డేటా ఎంట్రీ ప్రక్రియ జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# హౌసింగ్ బోర్డు దేవస్థానం సిల్వర్ జూబ్లీ కరపత్రాల ఆవిష్కరణ

-బత్తుల లక్ష్మారెడ్డి పూజలు





మిర్యాలగూడ ఆర్సీ,నవంబర్ 30(తరంగాలు): మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని నిర్వహించబోయే సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు మరియు ధనుర్మాస ఉత్సవాల కరపత్రాలను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బి ఎల్ ఆర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన,ఈ ఉత్సవాల్లో నియోజకవర్గ ప్రజలంతా పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ కీలకంగా పాల్గొన్నారు. స్వామి వారి కృపతో ప్రజలందరి సంక్షేమం సాధించాలనే ఆకాంక్ష వ్యక్తమైంది.

# అడవిదేవలపల్లిలో దున్నపోతుల గండి లిఫ్ట్ పనుల పరిశీలన

సాగు నీటి అందింపే లక్ష్యంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి






మిర్యాలగూడ ఆర్సీ, నవంబరు30 (తరంగాలు): మిర్యాలగూడ నియోజకవర్గంలోని అడవిదేవలపల్లి మండలంలో నిర్మాణ దశలో ఉన్న దున్నపోతుల గండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు సాగు, తాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. దున్నపోతుల గండి లిఫ్ట్ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. వచ్చే ఏడాదిలోగా రైతులందరికీ సాగునీరు అందించడానికి ప్రతిష్టాత్మకంగా పని చేయాలని స్పష్టం చేశారు.కాంట్రాక్టర్లు ప్రాజెక్టు పనులను వేగంగా పూర్తి చేయాలని కోరుతూ, వారికి నిధుల కొరత లేకుండా ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ సభ్యులు రఘువీర్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

-బెస్ట్ రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 1లక్ష రూపాయల టిఎల్ఎం పరికరాలు అందజేత




నల్లబెల్లి,నవంబర్ 30(తరంగాలు): విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ముక్కా రమేష్ సూచించారు.శనివారం మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ నందిగామ పాఠశాలకు లక్ష రూపాయల విలువగల కంప్యూటర్,ప్రింటర్,పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం,లైబ్రరీ పుస్తకాలు,సైన్స్ ల్యాబ్ పరికరాలు,ల్యాబ్ టేబుళ్లను బెస్ట్ రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ ఎడ్యుకేషన్ పేరుతో విద్యార్థులకు అవసరమైన పరికరాలు ముక్క రమేష్,ముక్క శ్రీనివాస,వీరేశలింగం చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ కు అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముక్కా రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న మెరుగైన బోధనకు తమ వంతు సహాయముగా ఈ పరికరాలను అందజేస్తున్నామని వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు అనురాధ మాట్లాడుతూ లక్ష రూపాయల విలువ గలిగిన టిఎల్ఎం పరికరాలను అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ టిఎల్ఎం పరికరాలను సద్వినియోగం చేసుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం నందిగామ పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు,శ్రీలత,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఖాదర్ పేటలో పౌర హక్కుల దినోత్సవం



చెన్నారావుపేట,30నవంబర్ (తరంగాలు): చెన్నారావుపేట మండలం ఖాదర్ పేట గ్రామంలోని ఎస్సీ కాలనీలో విజిలెన్స్ మానిటరీ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు.శనివారం మండలంలోని ఖాదర్ పేట గ్రామంలో ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసిల్దార్ ఫణి కుమార్,ఎంపీడీవో శ్రీవాణి, ఎస్సై రాకేష్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ.. సమాజంలో సమానత్వం బాధ్యత పాటిస్తూ ప్రతి ఒక్కరికి చట్టాలపై వివక్షత ఎస్సీ,ఎస్టీల పై జరుగుతున్న అత్యాచారాల నిర్మూలనపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీధర్ రాజ్,డాక్టర్ భద్రయ్య, ఐ.సీ.పీ.ఎస్ సూపర్వైజర్ రాధా,జిల్లా మానవ హక్కుల సంఘం అధ్యక్షురాలు గడ్డం సుభద్ర, పంచాయతీ కార్యదర్శి నాసం వీరన్న, సిసి మాణిక్యం, ఆర్ఐ రషీద్, మండల మహిళా సంఘం సమైక్య అధ్యక్షురాలు హైమా, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్, గ్రామ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మృతదేహం లభ్యం.



పాలేరు ఆర్సీ,30నవంబర్(తరంగాలు): కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంలో సాగర్ ఎడమ కాలువలో గల్లంతయిన వ్యక్తి మృతదేహం లభ్యం అయింది. నేలకొండపల్లి మండలం బైర్నపాడు గ్రామానికి చెందిన గుడివాడ ఉపేందర్ అత్త గారింటికి వచ్చాడు. బుధవారం సాయంత్రం ఈత కొట్టేందుకు కాల్వలో దిగిన ఉపేందర్ ప్రమాదవశాత్తు నీటిలో మునిగాడు. శనివారం ఉదయం మత్స్యకారులు గాలింపు చర్యలు చేపట్టగా మృతదేహం లభ్యమైంది. ఈ మేరకు పంచనామా నిమిత్తం నేలకొండపల్లి ప్రభుత్వ దవాఖానాకు తరలించారు.

## గురుకుల బాటకు బయలుదేరిన వాహనాలకు జెండా ఊపి ప్రారంభించిన

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట ఆర్సి,నవంబర్ 30(తరంగాలు):** కాంగ్రెస్ ప్రభుత్వం 11 నెలల పాలన నిర్లక్ష్యానికి రాష్ట్రంలో గురుకుల విద్యా వ్యవస్థ కుప్పకూలిన వ్యవహారంపై బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు శనివారం తెలంగాణ భవన్ నుండి గురుకుల బాటకు బయలుదేరిన బిఆర్ఎస్వీ నాయుకుల వాహనాలకు తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్,మాజీ ఎమ్మెల్యేబాల్క సుమన్ , రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా.కేతిరెడ్డీ వాసుదేవ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్,సీనియర్ విద్యార్థి నాయకులతో కలిసి నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. గురుకులాలలో ఉన్న సమస్యలపై డిసెంబర్ 1 నుండి 7వ తేది వరకు రాష్ట్రంలోని గురుకులాలను అధ్యయనం చేసి రిపోర్టును రాష్ట్రస్థాయిలో బిఆర్ఎస్ పార్టీ నియమించిన ఫైవ్ మెన్ కమిటీకి విద్యార్థి నాయకులు అందజేస్తారు.ఫైవ్ మెన్ కమిటీ ఇచ్చిన రిపోర్టును బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ద్వారా అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు కి అందజేసి, ప్రతిపక్ష పార్టీ గా అసెంబ్లీ సమావేశాలలో గురుకులాల సమస్యలపై పూర్తి ఆధారాలతో ప్రభుత్వాన్ని ఎండగట్టనున్నది.ఈ కార్యక్రమంలో గురుకుల బాటకు సంబంధించి 33 జిల్లాల ఇన్చార్జిలు,విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశాలకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

-జాబ్ చార్జ్ ప్రకారమే పనులు చేయించాలి

-బిఆర్టియు జిల్లా అధ్యక్షులు గోన యువరాజు



**నర్సంపేట ఆర్సి, నవంబర్ 30(తరంగాలు):** ఆశ వర్కర్లకి గత సంవత్సరం నుండి పెండింగ్ లో ఉన్న లెప్రసి సర్వే , పల్స్ పోలియో,టిబి సర్వే డబ్బులు వెంటనే చెల్లించాలని తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ బిఆర్టియు అనుబంధ సంఘం ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా డిఎంహెచ్వో సాంబశివరావు కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బిఆర్టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, ఆశా వర్కర్ల అధ్యక్షురాలు కలువాల లలిత మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు ఇవ్వకుండానే మళ్లీ సర్వే చేయాలని చెప్పడం సరికాదని అన్నారు.సర్వే కు ఉపయోగించే రిజిస్టర్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. జాబ్ చార్ట్ లో లేని పనులను ఆశ వర్కర్లచే వైద్యాధికారులు చేపిస్తున్నారని తక్షణమే వాటిని నిలిపివేయాలన్నారు. సబ్ సెంటర్ డ్యూటీలు ఆశాల పరిధిలో లేకపోయినా ఒకవైపు డ్యూటీలు వేసి మరోవైపు సర్వేలు చేయాలని ఫీల్డ్ లో ఉండాలని చెప్పటం వల్ల మానసిక పని ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. సబ్ సెంటర్ డ్యూటీ లు తమ పరిధిలోకి రాదని తేల్చి చెప్పిన ఆశా వర్కర్లకు జీతాలు వేయడం లేదని ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. ఇది ఇలానే మళ్లీ పునరావతమైతే డిఎంహెచ్ఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అనిత,సంధ్య, మల్లీశ్వరి,శమ,సాలమ్మ, సునీత,మంజుల,రేఖా తదితరులు పాల్గొన్నారు.

## బండౌతపురం గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం



**వర్ధన్నపేటనవంబర్ 30(తరంగాలు):** మండలంలోని బండౌతపురం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ కార్యదర్శి అధ్యక్షతన నిర్వహించగా దానికి ముఖ్య అతిధులుగా హాజరైన వర్ధన్నపేట తాసిల్దార్ విజయకుమార్ , ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటర్ కమిటీ సభ్యులు బిర్రు మహేందర్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ ప్రజల బాగోవుల కొరకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రాసి రిజర్వేషన్లు పొందుపరచడం జరిగిందని అన్నారు. కాబట్టి గ్రామములో ఉండబడిన దళిత గిరిజనులు విద్యా వైద్య అంటరానితనం తదితర అంశాల పైన సంక్షేమ పథకాల విషయంలో ముందు వరసలో నిలబడి వాటిని సద్వినియోగపరచుకోవాలనిఅన్నారు . ఈ కార్యక్రమంలో ఆర్ఐ సోషల్ వెల్ఫేర్ ఎస్ డబ్ల్యూ అంబేద్కర్ సంఘం వివేకానంద మాదిగ జనగామ చంద్రమౌళి మాదిగ కారోబార్ తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలను విస్మరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

-వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్య చరణ కమిటీ




**హన్మకొండ ప్రతినిధి నవంబర్ 30 (తరంగాలు)** వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు,గురుకులాలు సంక్షేమ హాస్టల్లు కేజీబీవీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ పాఠశాల బందు హనుమకొండ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో విజయవంతం అయినట్లు విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ తెలిపింది.ఉదయం మర్కాజి స్కూలు, ఎల్ బి హెచ్ ఎస్ గర్ల్స్ హైస్కూలు మొత్తం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల బంధు జరిగింది.అనంతరం యు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతి పి డి ఎస్ యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వంశీకృష్ణ, రాచకొండ రంజిత్ యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాలోత్ రాజేష్ నాయక్ ఏఐఎస్బి జిల్లా నాయకులు మోహన్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయమైందని ఈ బందులో స్వచ్ఛందంగా పాల్గొన్న విద్యార్థి లోకానికి ధన్యవాదాలు తెలియజేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యా విధానంపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు సంవత్సర కాలంగా అనేక సార్లు ఫుడ్ పాయిజన్ జరిగిన ఈ ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు ఇప్పటికి ఆరుగురు ఆత్మహత్య చేసుకున్నారు అనేక మంది అనారోగ్యాల బారిన పడిన ఈ ప్రభుత్వం పట్టనట్టు వ్యవహరిచటం ఏంటని ప్రశ్నించారు.ప్రభుత్వం కమిషన్ వేసినప్పటికీ ఆ కమిషన్ సమాచారం ఇచ్చి రావడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదని తెలిపారు అదేవిధంగా గురుకులాలకు హాస్టళ్లకు కాంట్రాక్టర్లు నాస్తిరకం సరుకులను పంపిణీ చేయడం వల్ల విద్యార్థులు ఆనారోగ్యం పాలు అవుతున్నారని మండిపడ్డారు కాంట్రాక్టర్లకు అధికారులు కొమ్ము కాయడం వల్ల అధికారులు ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తున్నారని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కొన్నిచోట్లలో నిర్లక్ష్యం చేయడం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని తెలిపారు అదేవిధంగా ప్రభుత్వ పాఠశాల మధ్యాహ్న భోజనానికి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజన మేస్త్రార్జ్ పెంచాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో దశల వారి ఆందోళన కార్యక్రమం పిలుపు నిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వి డి ఎస్ యు నాయకులు రమేష్ ప్రవీణ్ ఏఐఎస్బి జిల్లా నాయకులు మహేష్ యుఎస్ఎఫ్ఐ నాయకులు రాకేష్ కృష్ణమూర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ క్లబ్ లో ఆల్ ఇండియా టెన్నిస్ టోర్నమెంట్ ని

-ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

-క్రీడలు ఆరోగ్యం తో పాటు మానసిక ఒత్తిడి తగ్గిస్తాయి

-టెన్నిస్ ఆడి సందడి చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు




**హన్మకొండ ప్రతినిధి నవంబర్ 30 (తరంగాలు)** కాకతీయులు పరిపాలించిన గడ్డపై జాతీయ స్థాయి టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తి తో ఆడాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అన్నారు దేశ వ్యాప్తంగా వస్తున్న క్రీడాకారులకు ఓరుగల్లు ఆతిద్యం ఇవ్వడం దీనికి జిల్లా టెన్నిస్ కమిటీతో వరంగల్ క్లబ్ తీసుకొన్న చొరవ గర్వకారణమని భవిష్యత్తులో ఇలాంటి టోర్నమెంట్ లు ఇక్కడ జరిగే విధంగా చొరవ చూపాలని అన్నారు హనుమకొండ జిల్లా సుబేదారి లోని వరంగల్ క్లబ్ లో సీనియర్ టెన్నిస్ క్రీడాకారుడు దివంగత శ్రీనివాస్ గౌడ్ జ్ఞాపకార్థం 2లక్షల 50వేల రూపాయల బహుమతితో వరంగల్ జిల్లా టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆల్ ఇండియా టెన్నిస్ అసోసియేషన్ నేషనల్ లెవెల్ మెన్స్ ఓపెన్ టోర్నమెంట్ ను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా వరంగల్ క్లబ్ టెన్నిస్ ఆర్గనైజేషన్ తో కలసి టెన్నిస్ ఓపెన్ టోర్నమెంట్ కు టాస్ వేసి ప్రారంభించారు.ఆల్ ఇండియా నుంచి విచ్చేసిన మెంటర్స్,క్రీడాకారులు ఉమ్మడి వరంగల్ జిల్లా విశిష్టతను కాకతీయుల నాటి కళ ఖండాలను వీక్షించి కాకతీయ చరిత్రను ఇక్కడ ఉన్న ప్రాచీనమైన దేవాలయాలను దర్శించుకోవాలన్నారు.అనంతరం క్రీడాకారులతో కలిసి సరదాగా ఆడారు.అనంతరం వరంగల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ మా అసోసియేషన్ అందరికి ఆత్మీయ స్నేహితుడు టెన్నిస్ ప్లేయర్ దివంగత శ్రీనివాస్ జ్ఞాపకార్థం జాతీయ స్థాయిలో ఈ క్రీడా పోటీలు నిర్వహించడం సంతోషకరమని భవిష్యత్తులో కూడా వరంగల్ ఇలాంటి టోర్నమెంట్ లు నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమం లో వరంగల్ క్లబ్ సెక్రటరీ రవీందర్ రెడ్డి,జిల్లా షటిల్ బాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రమేష్ కుమార్,టెన్నిస్ అసోసియేషన్ కార్యదర్శి మనోహర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎల్లా మురుగన్, రాజేశ్వరరావు, ప్రవీణ్ రెడ్డి,ప్రభాకర్ రావు,ప్రవీణ్ రెడ్డి , జాయింట్ సెక్రెటరీ కన్నారెడ్డి పురుషోత్తం రెడ్డి,గోపాల్ రావు,ఈసీ మెంబర్లు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సఖీ జాతీయ మహిళా మండలి వనభోజనాలు

-నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం పామి లేరులో ఘనంగా సఖీ జాతీయ మహిళా మండలి వనభోజనాలు నిర్వహించడం జరిగింది .కొత్తగూడెం, భద్రాచలం, మణుగూరు, పాల్వంచ నుండి సఖి జాతీయ మహిళా మండలి సోదరీమణులు అత్యధిక సంఖ్యలో హాజరు కావడం జరిగింది.ఖమ్మం నుండి నేషనల్ కమిటీ, హైదరాబాదు నుండి నేషనల్ కమిటీ ముఖ్య సభ్యులు హాజరు కావడం జరిగింది. కార్తీక వనభోజనాలు నిజంగా వనంలో జరగడం చాలా సంతోషదాయకంగా ఆనందదాయకంగా ఉన్నదని ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు. తెలుగువారి సాంప్రదాయాలకు, ఆచారాలకు, అభిరుచులకు ప్రత్యేకమైనది మన భోజనాల కార్యక్రమం అని తెలియజేశారు.కులాలకు అతీతంగా,మతాలకతీతంగా,ప్రాంతాలకతీతంగా సోదరీమణులు అందరూ ఒకే చోట హాజరై సంతోషాలను ఆనందాలను పంచుకోవడం చాలా సంతృప్తిని ఇచ్చిందని నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు.పామిలేరులో సఖీ జాతీయ మహిళా మండలి సోదరీమణులు ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో కన్నుల విందుగా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.గోదావరి పరివాహక ప్రాంతమైన పాములేరులో మంచి వాతావరణంలో సఖీ జాతీయ మహిళా మండలి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వనభోజనాల కార్యక్రమం జరిగినది.సఖి జాతీయ మహిళా మండలి వనభోజనాల కార్యక్రమానికి హాజరైన సోదరిమణులందరికీ బహుమతులను కానుకగా వనభోజనాల సందర్భంగా ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో నేషనల్ ప్రెసిడెంట్ కంచర్ల మంజూష, నేషనల్ కో చైర్ పర్సన్ అనిక గౌరీ, నేషనల్ ట్రెజరర్ రాయలసంధ్య, నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు కుంజా రమాదేవి, షేక్ షాహిన్,మహేశ్వరపు మాధవి, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ జన్నా స్వర్ణలత, నేషనల్ కమిటీ మెంబర్స్ తోటమంగా,జీడిదేవి, నేషనల్ సెక్రటరీ సిహెచ్ నాగమణి, నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రణబోతు ఉమా, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ఈశ్వరమ్మ, మణుగూరు ఇంచార్జ్ వేముల స్వరూప,జిల్లా సెక్రటరీ బత్తుల సుజాత, జిల్లా జాయింట్ సెక్రెటరీ గైని లక్ష్మీబాయి, లావణ్య, వసుమతి, రూప, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మంగాదేవి, సీత,సమ్మక్క, కొమరం నిర్మల,శాంత కుమారి, గైని మానస,ఊటుకూరు సింధు,శిరీష,హేమ తదితర మహిళా సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# ప్రతీ విద్యార్థి లో ఎదో ఒక నైపుణ్యం దాగి ఉంటుంది

### -వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య



**హన్మకొండ ప్రతినిధి నవంబర్ 30 (తరంగాలు)**
హన్మకొండ ప్రశాంత్ నగర్ లోని తేజస్వి పాఠశాలలో పాఠశాలలో విద్యా శాఖ హన్మకొండ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన 2024 ముగింపు కార్యక్రమానికి ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి లో ఎదో ఒక రకమైన నైపుణ్యం దాగి ఉంటుందని దాన్ని గుర్తించి వెలికి తీసే బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పైనే ఉంటుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.ప్రతీ ఒక్కరూ కలలు కనాలి వాటిని నిజం చేసుకునేందుకు కార్యాచరణ రూపొందించుకోవాలని అన్నారు. మనం చేసే ఇన్నోవేషన్ లు సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని తెలిపారు. ఏ ఇన్నోవేషన్ అయిన భూమికి, పర్యావరణానికి హాని కలిగించకుండా ఉండాలని అన్నారు.ప్రస్తుతం దేశ రాజధాని ఢిల్లీలో గాలి నాణ్యత అత్యల్పస్థాయికి పడిపోయిందని, భవిష్యత్ లో గాలిని కూడా కొనుక్కోవాల్సి వస్తుందేమో అన్న భయం కలుగుతుందని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగన్ని తగ్గించి పర్యావరణానికి మేలు చేసే ఆవిష్కరణలు తీసుకురావాలని కోరారు.కేవలం నాలుగు గోడల మధ్య కూర్చొని చదవడమే కాదు, బయట సమాజం పట్ల కూడా అవగాహన పెంచుకోవాలని సూచించారు.అనంతరం వైజ్ఞానిక ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి,డీఈవో వాసంతి,ఇతర విద్యా శాఖ అధికారులు,విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా





**వరంగల్ప్రతినిధి,30 నవంబర్,(తరంగాలు):**
వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల ( ఈవీఎంల)ను భద్రపరిచిన గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఇంచార్జి ఆదనవు కలెక్టర్ విజయలక్ష్మి తో కలసి శనివారం తనిఖీ చేశారు.కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని ఈవీఎం గోదాములను కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాములను పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రికార్డుల నిర్వహణ,భద్రతా చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ,పోలీస్ బందోబస్తు పటిష్టంగా ఉండాలన్నారు.ఈ తనిఖీలో తహసీల్దార్ ఇక్బాల్, నాయబ్ తహసీల్దార్ రంజిత్,తదితరులు పాల్గొన్నారు.

# పైడిపల్లి గ్రామంలో ఘనంగా పౌరహక్కుల దినోత్సవం

### -హాజరైన ఆర్డీవో నారాయణ



**హన్మకొండ ప్రతినిధి నవంబర్ 30 (తరంగాలు)**
పరకాల మండలం పైడిపల్లి గ్రామం లో పౌర హక్కుల దినాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం పరకాల మండల తాసిల్దార్ వెంకట భాస్కర్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఆర్ డి ఓ డాక్టర్ నారాయణ,పరకాల సర్కిల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్,కెవిపిఎస్ మండల కార్యదర్శి అంబాల రవీందర్ హాజరై మాట్లాడుతూ...ప్రతినెల 30న చివరి శనివారం రోజున జరపాలని భారత రాజ్యాంగంలో ఉన్న పౌరుని యొక్క హక్కులను అవగాహన కల్పించడం,అర్థం చేసుకోవడం కోసం అలాగే గ్రామంలో ఉన్న దళితులపై ఎలాంటి వివక్షత రూపాలు చూపకూడదని అలాగే వార్ నివసిస్తున్న వాడలలో రోడ్ల డ్రైనేజీ మంచినీరు సౌకర్యాలతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో కూడా వీరికి చట్టపరమైన హక్కులని ప్రతి ఒక్క మనిషిని మనిషి రూపకంగా చూసే విధంగా పోలీస్ స్టేషన్లో ఎస్సీ ఎస్టీలపై జరుగుతున్న అత్యాచారాలు వివేక్షత రూపాలకు గురవుతున్న వారి యొక్క సమస్యల పరిష్కారం పరిష్కారం కాకపోవడం అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.ఈ యొక్క పౌర హక్కుల దినాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పరకాల మండల ఎమ్మార్వో వెంకట భాస్కర్ కు కేవీపీఎస్ తరఫున ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తూ పరకాల మండలంలోఉన్న ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం కోసం కేవీపీస్ వంతు సహకారాన్ని చేస్తామని ఎక్కడ ఎవరికి సమస్య వచ్చినా అధికారులు దృష్టికి తీసుకుని వెళ్లి అన్ని రకాల చేదోడు వాదోడుగా ఉంటామని ఆయన కోరారు ఈ యొక్క కార్యక్రమంలో అధికారులు మండల స్పెషల్ ఆఫీసర్ విన్సెంట్ బాబు,ఏపీవో ఇందిరా పంచాయతి కార్యదర్శి దినేష్ ఆర్ ఐ గ్రామ అంగన్వాడి ఆశ కేవీపీస్ పరకాల మండల అధ్యక్షులు దోర్నాల కుమార్,నాయకులు పెండల తిరుపతి,శోభన్,సమృద్ధి వర్ధన్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

# రైతు పండుగ కార్యక్రమంలో పాల్గొన్న

### -మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్



**నర్సంపేట ఆర్సి,నవంబర్ 30 (తరంగాలు):**
నర్సంపేట పట్టణం లోని రైతు వేదిక లొ ఏర్పాటు చేసిన రైతు పండుగ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ బొబ్బల రమణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి మహబూబ్ నగర్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవాలు మెదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా రైతు పండుగ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, ఎంపిలు, కార్పోరేషన్ చైర్మన్లు, పాల్గొని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లొ రైతు పండుగ కార్యక్రమంలో భాగంగా మూడు లక్షల 20వేల మంది రైతుల కి రెండు లక్షల రుణమాఫీ చేసే కార్యక్రమాన్ని భారీ బహిరంగసభను డిజిటల్ స్క్రీన్స్ లొ వీక్షించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, నర్సంపేట మండలంలోని రైతు సోదరులు,నర్సంపేట కాంగ్రెస్ పార్టీ మండల,పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గురజాడ వెంకట అప్పారావు వర్ధంతి సందర్భంగా మర్రి మొక్క నాటిన

### వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య



**నర్సంపేట ఆర్సీ, 30నవంబర్, (తరంగాలు):**
గురజాడ వెంకట అప్పారావు వర్ధంతి సందర్భంగా వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య మర్రి మొక్కలు నాటారు.శనివారం వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గుండ్ర పల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల వాటర్ ట్యాంక్, చెరువు మత్తడి వద్ద, గంగమ్మ తల్లి దేవత శిల్పం, స్మశాన వాటిక 4 వైపులా వెళ్లే రోడ్ ప్రక్కన అభ్యుదయ కవితా పితామహుడు, గురజాడ వెంకట అప్పారావు వర్ధంతి సందర్భంగా ప్రముఖ వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య మర్రి మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు నేను నాటిన ఈ మర్రి మొక్క పెంచడం నాదే బాధ్యత అన్నారు. భవిష్యత్తు తరాలకు ఉపయోగపడడానికి వటవృక్షం అయి మానవులకు, జంతువులకు, పక్షులకు ప్రాణకోటి జీవులకు గాలి,నీడ, ఫలములు అందించాలని భగవంతుని వేడుకున్నారు. దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని ఎలుగెత్తి చాటిన తెలుగు వైతాళికుడు గురజాడ అప్పారావు బాల్యవివాహాలు, కన్యాశుల్కం వంటి సాంఘిక దురాచారాలను ఎదిరించిన గొప్ప సంఘ సంస్కర్త గురజాడ అప్పారావు అని కొనియాడి మహనీయునికి వన ప్రేమికుడు సమ్మయ్య ఘన నివాళులర్పించారు.

# ఏనుమాములలో పౌర హక్కుల దినోత్సవం



**(తరంగాలు):**
వరంగల్ జిల్లా 14వ డివిజన్ ఏనుమాముల ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్, దళిత రత్న నమిండ్ల చిన్నస్వామి హాజరై మాట్లాడుతూ ఈ దేశంలో మనిషికి ఒకటే విద్య అని,విద్య ద్వారానే సమాజంలో జ్ఞానం పొంది ఎంతోమంది విద్యార్థి, విద్యార్థులు తల్లిదండ్రులకు గుర్తింపు తెచ్చేలా ఐఏఎస్ లు, ఐపీఎస్ లు కావాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లు పరిశుద్ధ కార్మికులకు భూమిలేని నిరుపేదలకు ఎంతోమంది చదువుకొని ఉద్యోగాలు లేక పెయింటర్ గా మారుతున్న నిరుద్యోగులకు కూడా ఈ ప్రభుత్వం ఆకాశం కల్పించాలన్నారు. రైతులకు సాదా బైనామా పట్టా పాస్బుక్కు లేని వాళ్లకు పట్టా పాస్ బుక్కులు అందివ్వాలని వరంగల్ డి టి సుమన్ తెలిపారు. ప్రతి నెల 30వ తేదీన జరిగే పౌర హక్కుల దినోత్సవానికి జిల్లా అధికారులు సరిగా పాల్గొనడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తూర్పాటి రవీందర్,వరంగల్ డిటి సునీల్,ఆర్ ఐ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ పోలీస్ డిపార్ట్మెంట్,గ్రామస్తులు,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### -డిప్యూటీ తహసిల్దార్ పల్లకొండ రవి




**నర్సంపేట ఆర్సీ,30నవంబర్ (తరంగాలు):**
ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తహసిల్దార్ పల్లకొండ రవి అన్నారు.నెక్కొండ మండలం సాయిరెడ్డిపల్లి ఎస్టీ కాలనీలో ఎస్ ఓ శ్రీనివాసరావు అధ్యక్షతన పౌరహక్కుల దినోత్సవం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ తహసిల్దార్ పల్లకొండ రవి హాజరై మాట్లాడుతూ ప్రతి పౌరుడు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని,అంబేద్కర్ కలలు కన్న సమాజాన్ని నిర్మాణం చేయాలని, అంటరానితనం రూపుమాపి సమానత్వం కొరకు సామాజిక చైతన్యం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అందుకే అందరూ సమ సమాజ నిర్మాణానికి కృషి చేయాలన్నారు. ఆర్థిక,రాజకీయ, సామాజిక అభివృద్ధిలో ముందుండాలని అన్నారు.ప్రజల వద్ద నుండి వచ్చిన వినతులను స్వీకరించి తగిన పరిష్కారం చేస్తామన్నారు.అనంతరం పౌరహక్కుల ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మీటింగ్ వద్ద సహపంక్తి భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు, జిల్లా విజిలెన్స్ , మానిటరింగ్ సభ్యులు మాంకాల యాదగిరి, హెచ్ డబ్ల్యు ఓ రాజేంద్ర ప్రసాద్, సీసీ గంధం యాకాంబ్రం, పంచాయతీ సెక్రటరీ నాగార్జున, అంగన్వాడీ టీచర్ సునీత, ఆశా వర్కర్ మరియు, యూ పి ఎస్ ఉపాధ్యాయుడు కృష్ణ, రేషన్ డీలర్ రేణుకా, మాజి ఎంపీటీసీ వినయ్ కుమారి, సి ఇ అసిస్టెంట్ రాజేష్, ఎస్ ఆర్ పి యాకు, ప్రశాంత్ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా బద్రు నాయక్



గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేస్తా బద్రు నాయక్ అధ్యక్షులుగా గూగుల్ బద్రు నాయక్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా శనివారం హైదరాబాద్ లో ఎన్నుకున్నారు వ్యవస్థాపక అధ్యక్షులు సభావాత్ శ్రీను నాయక్ నియామక పత్రాన్ని అందించారు జిల్లాలో పూర్తిస్థాయి మండల కమిటీ నిర్మించాలని ఆదేశించారు . నాపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని అదేవిధంగా అధ్యక్షులు సభావాత్ శ్రీను నాయక్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే విధంగా నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర విద్యార్థి నాయకుడు ఆంగోత్ నగేష్ మరియు సేవాలాల్ సేన ఇంచార్జ్ గోపి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్ప స్వాముల రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన



**నారాయణఖేడ్,(తరంగాలు):** నారాయణఖేడ్ పట్టణంలోని శ్రీరామామందిరంలో రామ్ మందిర్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన లభించిందని ప్రముఖ సామాజికవేత్త,తెలంగాణ రాష్ట్ర ఉత్తమ రక్తదాత అవార్డు గ్రహీత ఓం ప్రకాష్ అన్నారు.శనివారం ఆయన మాట్లాడుతూ..సమయానికి రక్తం లభించకపోవడం,రక్తం అందుబాటులో ఉండకపోవడం వల్ల,ఆసుపత్రులలో రక్తపు నిల్వలు తగ్గడం వల్ల ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు అన్నారు.రక్తం విలువ తెలుసుకొని గత నాలుగు సంవత్సరాల నుండి అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నాము అన్నారు.శనివారం జరిగిన కార్యక్రమంలో 49 మంది రక్తదానం చేశారు అన్నారు. రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి ఈసందర్భంగా ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రామ్ మందిర్ అయ్యప్ప సేవ సమితి గురుస్వాములు స్వాములు శివానంద్ గురుస్వామి,మోహన్ గౌడ్ గురుస్వామి, మల్లప్ప గురుస్వామి, పాండు గురు స్వామి,కార్యక్రమానికి సహకరించిన శ్రీమహాలక్ష్మి హాస్పిటల్ మరియు స్వర్ణ జ్యువెలర్స్ నాగిరెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

**ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ సభ్యుడు శీలం ఉమేష్**




**పాలేరు ఆర్సీ,30 నవంబర్ (తరంగాలు):** పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి విద్యార్థుల ప్రాణాలు పోతున్నా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడంలేదని ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ సభ్యుడు శీలం ఉమేష్ అన్నారు.శనివారం ఎస్ ఎఫ్ ఐ. విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కూసుమంచి మండలలో ప్రభుత్వ పాఠశాలలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత నెల రోజుల నుండి ఫుడ్ ఫాయిజన్ తో విద్యార్థుల ప్రాణాలు పోతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకుండా దొడ్డు బియ్యంతో నాశరకమైన కూరగాయలతో భోజనం పెడుతున్నారన్నారు .గురుకుల, సంక్షేమ హాస్టల్లు, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఫుడ్ ఫయిజాన్ తోఅస్వస్థకు గురవుతున్నారు. వరుస ఘటనలపై ముఖ్యమంత్రి బాధ్యత వహించాలి.అలాగే ఫుడ్ ఫాయిజన్ తో మృతి చెందిన విద్యార్థుల మృతి కూడా ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు .వెంటానే విద్యార్థులకి నాణ్యమైన భోజనం మరియు అస్వస్థకు గురియైన వారికి మెరుగైన వైద్యం అందించాలి.వేంటనే విద్యా శాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ మండల నాయకులు నిమ్మల సునీల్,జగదీష్, అభి తదితరులు పాల్గొన్నారు .

# జీళ్లచెరువుకు ధాన్యం కోనుగోలు కేంద్రం మంజూరు

**-కేంద్రం కావాలని అడగ్గానే స్పందించిన క్యాంప్ ఇంచార్జ్**

**-రైతుల పక్షాన ధన్యవాదాలు తెలిపిన పెంద్ర అంజయ్య..**



**పాలేరు ఆర్సీ.30నవంబర్(తరంగాలు):** మండలంలోని జీళ్లచెరువు గ్రామంలో ధాన్యం కోనుగోలు కేంద్రం ఏర్పాటుకు అధికారులు అంగీకరించారు. ఈ ఏడాది ఒకవైపు ప్రభుత్వ సహాకారం..వరుణదేవుడి ఆశీర్వాదం ఫలితంగా జీళ్ళచెరువు రెవెన్యూ గ్రామాల్లో వరి పంట మంచి దిగుబడి వచ్చింది.ఈక్రమంలో జీళ్ళచెరువు గ్రామంలో కొనుగోలు కేంద్రం అవసరమని భావించిన కాంగ్రెస్ నాయకులు పెంద్ర అంజయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండా శ్రీనివాస్ రావు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, యువజన నాయకుడు గోపి సింహాద్రి, వారి యొక్క గ్రామ నాయకులు రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డితో, కూసుమంచి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డితో మాట్లాడి కోనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరగా వెంటనే స్పందించి జిల్లా అధికారులతో మాట్లాడి కోనుగోలు కేంద్రాన్ని మంజూరు చేశారు. అందుకు గాను జీళ్లచెరువు గ్రామంలో ఐకేపీ ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాని ఏర్పాటు చేసినందుకు మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అలాగే తుంబూరు దయాకర్ రెడ్డికి, భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి, సంబంధిత అధికారులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.. కోనుగోలు కేంద్రం వల్ల ఎప్పుడూ లేనంతగా ఈ సారి రైతులకు, కౌలు రైతులకు మరింత మేలు జరిగే అవకాశం ఉంది. పంట కొనుగోలు చేసిన వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లోకి నేరుగా డబ్బులు జమ చేయడంతో పాటు ప్రతి క్వింటాకు రూ.500 బోనస్ కలిపి ఇవ్వడం చాలా సంతోషకరం.. దీంతో జీళ్ళచెరువు రెవెన్యూ రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాము.గతంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పంటను కొనేవారే లేక నెలల తరబడి రైతులు ఇబ్బందులు పడే వారు, కొనుగోలు చేసిన డబ్బులు నెలల తరబడి వచ్చేవి కావు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కోనుగోలు కేంద్రానికి వచ్చిన కొద్దిరోజుల్లోనే కొనుగోలు చేసి, వారం రోజుల్లోనే అసలు, బోనస్ కలిపి రైతుల ఖాతాలో జమ చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. రైతులకు బోనస్ ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి ధన్యవాదాలు.. రైతులు చాలా సంతోషంగా ఉన్నారని, భవిష్యత్ లో కూడా ఇలాంటి పథకాలను మరిన్ని విడుదల చేసి రైతులకు అండగా ఉండాలని కోరారు.అలాగే రైతు భరోసాను త్వరగా విడుదల చేయాలని, తద్వారా యాసంగి పంటలకు పెట్టుబడి సహాయం అందించినట్లు ఉంటుందన్నారు.

# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వనభోజన కార్యక్రమం

**-భారీగా హాజరైన జర్నలిస్టులు**

**-నిత్యం బిజీగా ఉండే జర్నలిస్టులు ఒకచోట చేరిక**

**-భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని కోరిన జర్నలిస్టులు**



**నల్గొండ ఆర్సి,30నవంబర్ (తరంగాలు):** క్షణం తీరిక లేకుండా నిత్యం ఉరుకుల పరుగుల జీవితంలో గడిపే జర్నలిస్టులు.. అంతా ఒకచోట చేరి సందడి చేశారు. రెండు మూడు గంటలు తమ పనులన్నీ పక్కకు పెట్టి ఒక్కటిగా జత కట్టారు. మేమంతా ఒక్కటే అంటూ ఐక్యతను చాటారు. చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ కలిసి ఆటలు ఆడుతూ, పాటలు పాడుతూ సందడిగా గడిపారు. కార్తీక మాసం పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని రామ్ నగర్ పార్కులో నల్గొండ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు కార్తీక వన భోజనాలు ఏర్పాటు చేశారు. ఒక కుటుంబ సభ్యుల్లా అందరూ ఒక్కచోట చేరి భోజనాలు చేశారు. అంతకు ముందు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదట పరిచయ కార్యక్రమం తర్వాత బృందాలుగా ఏర్పడి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా జర్నలిస్టుల కోసం కార్తీక వనభోజనాలు ఏర్పాటు చేసిన నల్గొండ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి ప్రతి ఒక్కరూ అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల జర్నలిస్టుల మధ్య ఐక్యమత్యం పెరుగుతుందని పలువురు సీనియర్ జర్నలిస్టులు అభిప్రాయంవడ్డారం. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.




జర్నలిస్టుల తోడ్పాటు ఉంటే భవిష్యత్తులో జర్నలిస్టుల సంక్షేమం కోసం, కుటుంబ సభ్యులతో కలిసి ఆటవిడుపు కోసం, ఆరోగ్యం కోసం వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు వెల్లడించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన టీమ్ లకు ప్రెస్ క్లబ్ జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమం లో ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు, డి సత్యనారాయణ, ఎం యాదగిరి, వెంకటేశ్వర్లు, సోమ చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు : కట్టా సుధాకర్, విజయ భాస్కర్, యాదయ్య, మదనాచారి,కార్యదర్శులు : జూలకంటి అశోక్ రెడ్డి, వరకాంతం కిరణ్ రెడ్డి, ఉయ్యాల లింగయ్య,సంయుక్త కార్యదర్శులు :నేతి ఉపేందర్, బజరంగ్ ప్రసాద్, రవీందర్, సయ్యద్, పి రామకృష్ణ కార్యవర్గ సభ్యులు జె. కృష్ణ, సత్యనారాయణ, కనకయ్య, ప్రేమ్ కుమార్, అశోక్ కుమార్, బి జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ పాయిజన్ తో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం






**-ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు,వసతి గృహాల పైన సర్కారు దృష్టి పెట్టాలి**

**-రాయపర్తి మండల అధ్యక్షుడు గౌరి రాజు కుమార్**

**రాయపర్తి, 30నవంబర్ (:తరంగాలు)** విద్యార్థుల ప్రాణాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతుందని రాయపర్తి మండల అధ్యక్షుడు గౌరి రాజు కుమార్ అన్నారు.ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాయపర్తి, కొత్తూరు, పెరికేడు,ల్యాబర్తి ప్రభుత్వ పాఠశాలలో బంధును విజయవంతం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు గౌరి రాజు కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో, గురుకులలో ఫుడ్ పాయిజన్ కేసులు పెరుగుతున్నాయి. ఇటీవల కాలంలో వరుస ఘటనలు జరుగుతున్న అధికారులు మోద్దు నిద్రపోతున్నారా అని మండిపడ్డారు. విద్యార్థులకు పోషకాహారం అందించడంలో రాజీపడే ప్రసక్తి లేదని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటికైనా విద్యార్థులకు నాన్యమైన భోజనం అందించాలని, అదేవిధంగా చికిత్స పొందుతున్న విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ రాయపర్తి మండలం కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రేవంత్, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## రూపీ.. ఆల్‌టైమ్ లో

**ఒక్కరోజే 13 పైసలు పతనం**

**84.60 వద్దకు మారకపు విలువ క్షీణత**



**ముంబై,** డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ శుక్రవారం ఆల్‌టైమ్ కనిష్ఠానికి దిగజారింది. ఈ ఒక్కరోజే 13 పైసలు పడిపోయి మునుపెన్నడూ లేనివిధంగా భారతీయ కరెన్సీ 84.60 వద్దకు క్షీణించింది. దేశ జీడీపీ వృద్ధిరేటు దాదాపు రెండేండ్ల కనిష్ఠానికి పతనం కావడం.. విదేశీ మదుపరులు తమ పెట్టుబడులను అదేపనిగా ఉపసంహరించుకుంటుండటం ఓవరాల్ సెంటిమెంట్‌ను దెబ్బతీసిందని ఫారెక్స్ మార్కెట్ ట్రేడర్లు తాజా సరళిని విశ్లేషిస్తున్నారు. దీనికితోడు దేశంలోని దిగుమతిదారుల నుంచి డాలర్లకు పెరిగిన డిమాండ్ కూడా రూపీని బలహీనపర్చిందని చెప్తున్నారు. నిజానికి ఇటీవలికాలంలో డాలర్ ముందు రూపీ వెలవెలబోతూనే ఉన్నది. ఒక్కరోజే 10 పైసలకుపైగా క్షీణించిన సందర్భాలు అనేకం ఉన్నాయంటే కరెన్సీ మార్కెట్‌లో రూపాయి ఎదుర్కొంటున్న ఒత్తిడిని అర్థం చేసుకోవచ్చు. రూపాయి విలువ ఇలాగే పడిపోతే ఆ ప్రభావం.. ద్రవ్యోల్బణం, వడ్డీరేట్లు, జీడీపీలపై గట్టిగానే పడవచ్చని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**కోలుకున్న స్టాక్ మార్కెట్లు**

భారీ నష్టాల నుంచి దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం కోలుకున్నాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 759.05 పాయింట్లు లేదా 0.96 శాతం ఎగిసి 79,802.79 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలో 880.16 పాయింట్లు పెరగడం గమనార్హం. ఇక ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ కూడా 216.95 పాయింట్లు లేదా 0.91 శాతం ఎగబాకి 24వేల స్థాయికి ఎగువన 24,131.10 వద్ద నిలిచింది. భారతీ ఎయిర్‌టెల్, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, అదానీ పోర్ట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. రంగాలవారీగా హెల్త్‌కేర్, టెలీకమ్యూనికేషన్స్, ఎనర్జీ, టెక్నాలజీ షేర్లు రాణించాయి. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ 0.76 శాతం, మిడ్‌క్యాప్ 0.31 శాతం మేర పుంజుకున్నాయి. గురువారం సెన్సెక్స్ 1,190, నిఫ్టీ 361 పాయింట్లు నష్టపోయిన విషయం తెలిసిందే.

## బంగారం రుణాల జోరు..

### ఏడు నెలల్లో 50 శాతం వృద్ధి.. ఇవీ కారణాలు..!

ప్రతి ఒక్కరికీ కుటుంబ అవసరాల రీత్యా అత్యవసర పరిస్థితులు వస్తాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్య సమస్యలు గానీ, సొంతిల్లు కొనుక్కోవాలని గానీ, పిల్లల విద్యావసరాలకు సరిపడా డబ్బు అందుబాటులో లేని పరిస్థితి తలెత్తవచ్చు. అటువంటి పరిస్థితుల్లో బంగారంపై రుణాలు గానీ, పర్సనల్ లోన్లు గానీ తీసుకోవాల్సి వస్తుంది. పర్సనల్ లోన్లతో పోలిస్తే బంగారంపై రుణాలు తేలిగ్గా మంజూరు కావడంతోపాటు వడ్డీ రేట్ల భారం ఎక్కువగా ఉంటుంది. బంగారం తాకట్టుపై కేవైసీ పత్రాలు సమర్పిస్తే చాలు.. బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు రుణాలిచ్చేస్తాయి. గతంతో పోలిస్తే బంగారం తాకట్టు రుణాలు పెరిగిపోయాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఏడు నెలల్లో బ్యాంకుల్లో బంగారం తాకట్టు రుణాలు 50.4 శాతం వృద్ధి చెందాయి. ఇతర పర్సనల్ లోన్ల సెగ్మెంట్‌లో కేవలం సింగిల్ డిజిట్ వృద్ధిరేటు నమోదు కావడం ఆసక్తి కర పరిణామం.



గత మార్చి నెలాఖరు నాటికి గత ఆర్థిక సంవత్సరంలో రూ.1,02,562 కోట్ల బంగారం రుణాలు మంజూరు అయ్యాయి. ప్రస్తుతం ఆర్థిక సంవత్సరంలో అక్టోబర్ 18 నాటికి రూ.1,54,282 కోట్ల విలువైన బంగారం రుణాలను బ్యాంకులు మంజూరు చేశాయి. 2023-24లో ఏప్రిల్- అక్టోబర్ మధ్య బంగారం రుణాలతో పోలిస్తే 13 శాతం, వార్షిక ప్రాతిపదికన 56 శాతం వృద్ధిరేటు నమోదైంది. బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు (ఎన్బీఎఫ్సీ).. అన్ సెక్యూర్డ్ రుణాల కంటే సెక్యూర్డ్ రుణాలకు ప్రాధాన్యం ఇవ్వడంతో రుణ గ్రహీతలు బంగారం రుణాల వైపు మొగ్గు చూపారు. ఇదిలా ఉంటే గత ఏడు నెలల్లో ఎన్బీఎఫ్సీలకు బ్యాంకుల రుణాలు 0.7 శాతం తగ్గి రూ.1.5 లక్షల కోట్లకు చేరుకున్నాయి. బంగారం ధర పెరగడంతో ఇతర రుణాల గ్రహీతలు పాత రుణాల చెల్లింపునకు బంగారం తాకట్టు రుణాలు తీసుకుంటున్నారని, సెక్యూర్డ్ రుణాలకు మొగ్గు చూపుతున్నారని బ్యాంకర్లు చెబుతున్నారు. బంగారం రుణాలకు డిమాండ్ పెరగడానికి ఆర్థికంగా దెబ్బ తినడం కూడా కారణం అని కొందరు విశ్లేషకుల అంచనా. బంగారం తాకట్టు రుణాల విధానాలను సమీక్షించుకోవాలని గత నెలలో బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థల (ఎన్బీఎఫ్సీ)ను ఆర్బీఐ ఆదేశించడం గమనార్హం.

## విమానాల్లో బ్లాక్ ఫ్రైడే ఆఫర్లు

**-20 శాతం వరకు ఎయిర్ ఇండియా ఆఫర్**

**-రూ.1,199కే ఇండిగో ప్రారంభ టికెట్**

విమాన ప్రయాణికులను ఆకట్టుకోవడానికి పలు విమానయాన సంస్థలు ప్రత్యేకంగా 'బ్లాక్ ఫ్రైడే సేల్స్' ఆఫర్లను ప్రకటించాయి. దేశీయ విమానయాన దిగ్గజం ఇండిగోతోపాటు ఎయిర్ ఇండియా ఈ ప్రత్యేక ఆఫర్లను అందుబాటులోకి తీసుకొచ్చాయి. దీంట్లో ఇండిగో ఒకవైపు ప్రారంభ విమాన టికెట్ ధరను రూ.1,199గా నిర్ణయించింది. అంతర్జాతీయ రూట్‌లో రూ.5,199కే అందిస్తున్నది. ఈ ఆఫర్ కింద బుకింగ్ చేసుకున్న ప్రయాణికులు జనవరి 1 నుంచి మార్చి 31, 2025లోపు ఎప్పుడైనా ప్రయాణించవచ్చును. అలాగే ఎయిర్ ఇండియా విమాన టికెట్ల బేస్‌రేట్‌పై



20 శాతం వరకు తగ్గింపు ధరకు విక్రయిస్తుండగా..అంతర్జాతీయ రూట్లపై 12 శాతం తగ్గింపునిస్తున్నది. ఈ ఆఫర్ కింద బుకింగ్ చేసుకున్న ప్రయాణికులు జూన్ 30, 2025 లోపు ప్రయాణించాల్సి ఉంటుంది. భారత్ నుంచి ఆస్ట్రేలియా లేదా ఉత్తర అమెరికాల మధ్య మాత్రం అక్టోబర్ 30, 2025 లోపు ఎప్పుడైనా ప్రయాణించవచ్చును. ఎయిర్ ఇండియా వెబ్‌సైట్, మొబైల్ యాప్ ద్వారా బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుందని, లిమిటెడ్ సీట్లు ఉండగా, తొలుత వచ్చిన వారికి మాత్రమే ఈ ఆఫర్ లభించనున్నదని పేర్కొంది. ఈ ఆఫర్లు డిసెంబర్ 2 వరకు అందుబాటులో ఉండనున్నాయి.

## హైబ్రిడ్ మోడల్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ పాక్ ఓకే..!

### కానీ షరతులు వర్తిస్తాయంటున్న పీసీబీ..!

ఐసీసీ సూచనలు మేరకు ఛాంపియన్స్ ట్రోఫీని హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించేందుకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ సిద్ధమైనట్లు తెలుస్తున్నది. ఆ దేశంలో కొనసాగుతున్న ఆందోళన హక్కుల విషయంలో పీసీబీ చైర్మన్ మొహ్సిన్ నఖ్వీ.. ఐసీసీకి షరతులు విధించినట్లు సమాచారం. ఛాంపియన్స్ ట్రోఫీకి ఆతిథ్యం ఇచ్చేందుకు హైబ్రిడ్ మోడల్ మాత్రమే ఆచరణీయమైన పరిష్కారమని పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (%ూజదీ%)కి అంతర్జాతీయ క్రికెట్ మండలి ( ICC) తెలిపింది. ట్రోఫీ కోసం జట్టును పాక్‌కు పంపేది లేదని టీమిండియా స్పష్టం చేసింది. ఈ క్రమంలో హైబ్రిడ్ మోడల్‌ను ప్రతిపాదించింది. 29న వర్చువల్‌గా జరిగిన సమావేశంలో టోర్నీపై ఏకాభిప్రాయం కుదరలేదు. ఈ క్రమంలోనే పాక్ రాజీకి వచ్చినట్లు తెలుస్తున్నది.నవంబర్ 2021లో ఛాంపియన్స్ ట్రోఫీ-2025 ఆతిథ్య హక్కులను పాకిస్తాన్ పొందింది. ఈ సంవత్సరం ప్రారంభంలో ఈవెంట్‌కు సన్నాహకంగా పీసీబీ మూడు స్టేడియాలను పునరుద్ధరించడం మొదలుపెట్టింది. భారత ప్రభుత్వం తమ జట్టును పాకిస్తాన్‌కు పంపేందుకు నిరాకరించింది. అయితే, గ్రూప్ దశలు, సెమీ ఫైనల్స్,



ఫైనల్‌తో సహా భారత క్రికెట్ జట్టు పాల్గొన్న అన్ని మ్యాచ్‌లు (అర్హత సాధిస్తే) దుబాయిలో జరుగుతాయి. గ్రూప్ దశలోనే భారత్ నిష్క్రమిస్తే లాహోర్‌లో సెమీ-ఫైనల్, ఫైనల్‌కు ఆతిథ్యమిచ్చే హక్కును పాకిస్తాన్ దక్కుననున్నాయి. ఇక భవిష్యత్తులో ఐసీసీ ఈవెంట్‌లకు భారత్ ఆతిథ్యం ఇస్తే.. పాకిస్తాన్ మ్యాచ్‌లు తటస్థ వేదికల్లో ఆడాల్సిందేనని పీసీబీ స్పష్టం చేసింది. భద్రతా కారణాలతో భారత్ జట్టును పంపేందుకు నిరాకరించింది. సుదీర్ఘ చర్చల తర్వాత ఐసీసీ హైబ్రిడ్ మోడల్‌ను ప్రతిపాదించింది.శుక్రవారం 12 మంది సభ్యులు, ముగ్గురు అసోసియేట్ సభ్యులు, ఐసీసీ చైర్మన్, ప్రతినిధులతో కూడిన ఐసీసీ బోర్డు సమావేశం టోర్నీపై ఎలాంటి ఏకాభిప్రాయం లేకుండానే ముగిసింది. అయితే, దౌత్యపరమైన ఉద్రిక్తతల మధ్య టోర్నమెంట్ సజావుగా సాగేందుకు దుబాయి టీమిండియా మ్యాచులకు ఆతిథ్యం ఇవ్వనున్నది. దుబాయిలో జరిగే మ్యాచ్‌ల ద్వారా వచ్చే గేట్ రాబడితో సహా ఆర్థిక ఏర్పాట్లు, పాకిస్తాన్‌తో ఆదాయ- భాగస్వామ్యాన్ని మినహాయించి, ఎమిరేట్స్ క్రికెట్ బోర్డ్‌కు ప్రత్యేకంగా ఉంటాయి. అయితే, టోర్నీ షెడ్యూల్‌పై ఇప్పటికీ ఐసీసీ క్లారిటీ ఇవ్వలేదు. ఇక ఛాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 19 నుంచి మార్చి 9 వరకు జరగనుంది. మొదట మ్యాచ్ తేదీలను మాత్రమే ప్రకటించి, ఆ తర్వాత మిగతా మ్యాచ్ తేదీలను వెల్లడించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. హైబ్రిడ్ మోడల్‌లో టోర్నీ నిర్వహించేందుకు పాక్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో.. నేడో, రేపో షెడ్యూల్‌ని ప్రకటించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## హోరాహోరీగా ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్..

### గుకేశ్, డింగ్ లిరెన్ మధ్య నాలుగో గేమ్ డ్రా


భారత గ్రాండ్‌మాస్టర్ దొమ్మరాజు గుకేశ్, చైనా ఆటగాడు డింగ్ లిరెన్ మధ్య సింగపూర్ వేదికగా ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్ హోరాహోరీగా సాగుతోంది. శుక్రవారం ఈ ఇరువురి మధ్య జరిగిన నాలుగో గేమ్ డ్రాగా ముగిసింది. దీంతో 14 గేమ్‌లు ఉన్న ఈ టోర్నీలో 4 గేమ్‌లు ముగిసేసరికి ఇరువురి ఖాతాలో తలా 2 పాయింట్లు చేరాయి.తొలి మ్యాచ్‌లో మాదిరిగానే ఆరంభం నుంచే దూకుడుగా ఆడేందుకు లిరెన్ యత్నించాడు. ప్రారంభంలో అతడి పావుల కదలిక అలాగే సాగింది. కానీ గుకేశ్ ఎక్కడా ఒత్తిడికి గురికాకుండా బదులివ్వడంతో అతడు వెనక్కి తగ్గాడు. ఆట మధ్యలోకి వచ్చేసరికి ఇరువురూ పలు తప్పిదాలు చేశారు. ఈ క్రమంలో జాగ్రత్త పడ్డ గుకేశ్, లిరెన్.. గేమ్ కోల్పోకుండా సేఫ్‌గా ఆడారు. 42 ఎత్తుల తర్వాత ఆట డ్రా గా ముగిసింది. శనివారం ఐదో గేమ్ జరుగనుంది.




# స్పోర్ట్స్

## లారా రికార్డును కోహ్లీ బద్దలు కొట్టే ఛాన్స్..

**సరికొత్త చరిత్రకు వేదిక కానున్న అడిలైడ్**



ఆస్ట్రేలియాలో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని భారత్ విజయంతో ప్రారంభించింది. మొదటి టెస్ట్ మ్యాచ్‌లో ఆతిథ్య జట్టును 295 పరుగుల తేడాతో ఓడించింది. విరాట్ కోహ్లీ రెండో ఇన్నింగ్స్‌లో 143 బంతుల్లో 30వ టెస్టు సెంచరీ నమోదు చేయడంతో ఈ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఇప్పుడు అతను డిసెంబర్ 6 నుంచి అడిలైడ్ ఓవల్‌లో డే-నైట్ టెస్ట్‌లో కీలకంగా మారనున్నాడు. ఈ క్రమంలో విరాట్ భారీ రికార్డు సాధించేందుకు చేరువలో ఉన్నాడు.పింక్-బాల్ టెస్ట్‌లో మరో 23 పరుగులు చేస్తే.. డే-నైట్ టెస్ట్‌లో అత్యధిక పరుగులు చేసిన భారతీయ ఆటగాడిగా విరాట్ కోహ్లీ మారనున్నాడు. దీంతో పింక్ బాల్ టెస్టులో 300 పరుగులు చేసిన తొలి భారత ఆటగాడిగా రికార్డులకెక్కనున్నాడు. ప్రస్తుతం కోహ్లీ 277 పరుగులతో నిలిచాడు. రెండో టెస్టులో మరో 102 పరుగులు చేస్తే 611 పరుగులతో పాటు ఈ మైదానంలో టెస్టు క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన విదేశీ ఆటగాడు బ్రియాన్ లారా రికార్డును బ్రేక్ చేసేందుకు సిద్ధంగా ఉన్నాడు. గ్రేట్ బ్యాట్స్‌మెన్ వివియన్ రిచర్డ్స్ పేరిట ఉన్న 552 పరుగుల రికార్డును బద్దలు కొట్టాలంటే అతనికి ఇంకా 44 పరుగులు కావాల్సి ఉంది.

రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), కేఎల్ రాహుల్, ధ్రువ్ జురెల్, నితీశ్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, జస్ప్రీత్ బుమ్రా , ప్రసిధ్ కృష్ణ, మహమ్మద్ సిరాజ్, ఆకాష్ దీప్, హర్షిత్ రాణా, సర్ఫరాజ్ ఖాన్, అభిమన్యు ఈశ్వరన్, దేవదత్ పడిక్కల్





# ఓటీటీలోకి అమరన్

తమిళ అగ్ర కథానాయకుడు శివ కార్తికేయన్, నటి సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ అమరన్. ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్ అనే పుస్తకంలోని మేజర్ వరదరాజన్ కథ ఆధారంగా వచ్చిన ఈ సినిమాకు రాజ్‌కుమార్ పెరియస్వామి దర్శకత్వం వహించాడు. దీపావళి కానుకగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. శివ కార్తికేయన్ కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలవడమే కాకుండా రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. థియేటర్‌లో ప్రేక్షకులను అలరించిన ఈ చిత్రం తాజాగా ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ఈ సినిమాను ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో డిసెంబర్ 05 నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కానున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ చిత్రంలో శివ కార్తికేయన్ ఆర్మీ అధికారి మేజర్ ముకుంద్ వరదరాజన్ పాత్రలో నటించగా.. కమల్ హాసన్, మహేంద్రన్, సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి నిర్మించారు.

# నెపోటిజంకు రీజన్ చెప్పిన కృతి సనన్



సౌత్ సినిమాతో సిల్వర్ స్క్రీన్ ఎంట్రీ ఇచ్చిన కృతి సనన్.. ప్రజెంట్ బాలీవుడ్‌లో ఫుల్ ఫామ్‌లో దూసుకుపోతున్నారు. ఆన్ స్క్రీన్ మాత్రమే కాదు.. ఆఫ్ స్క్రీన్ కూడా కృతి పేరు తెగ వైరల్ అవుతోంది. ఈ మధ్యే నిర్మాతగానూ మారిన ఈ బ్యూటీ, నెపోటిజం గురించి ఇంట్రస్టింగ్ కామెంట్స్ చేశారు.వన్ నేనొక్కడినే సినిమాతో సిల్వర్ స్క్రీన్ ఎంట్రీ ఇచ్చిన కృతి సనన్... తెలుగులో ఫెయిల్ అయినా నార్త్‌లో మాత్రం ఫుల్ ఫామ్ చూపిస్తున్నారు. కమర్షియల్ సినిమాలతో పాటు లేడీ ఓరియంటెడ్ సబ్జెక్ట్స్‌తోనూ సత్తా చాటుతున్నారు. ఓ వైపు గ్లామర్ ఇమేజ్‌ను క్యారీ చేస్తూనే, ట్రెడిషనల్ రోల్స్‌లోనూ వావ్ అనిపిస్తున్నారు.ప్రజెంట్ కెరీర్‌లో బెస్ట్ ఫేజ్‌ను ఎంజాయ్ చేస్తున్న ఈ బ్యూటీ ఇండస్ట్రీలో పరిస్థితుల గురించి ఇంట్రస్టింగ్ కామెంట్స్ చేశారు. ముఖ్యంగా ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీలోకి వచ్చి హీరోయిన్‌గా, నిర్మాతగా సత్తా చాటుతున్న కృతి, నెపోటిజం గురించి ఇంట్రస్టింగ్ కామెంట్స్ చేశారు.ఇండస్ట్రీలో ఎవరూ నెపోటిజాన్ని ఎంకరేజ్ చేయరు అన్నది కృతి కామెంట్. 'ప్రేక్షకులు, ఆడియన్సే స్టార్ కిడ్స్ విషయంలో ఎక్కువ ఇంట్రస్ట్ చూపిస్తారు, హైప్ క్రియేట్ చేస్తారు. కేవలం ఆ హైప్ కారణంగానే మేకర్స్ వాళ్లతో సినిమాలు చేస్తార'ని చెప్పారు. తన డ్రీమ్ రోల్ గురించి కూడా ఇంట్రస్టింగ్ కామెంట్స్ చేశారు కృతి. ఎప్పటికైన సూపర్ విమెన్ రోల్ ప్లే చేయాలన్నది తన కోరిక అన్నారు. అదే సమయంలో పూర్తి స్థాయిలో నెగెటివ్ రోల్ కూడా చేస్తానంటున్నారు కృతి



# ఆడైరెక్టర్ లేకపోతే నేను లేను

## అల్లు అర్జున్

'నన్ను 'ఆర్య'తో స్టార్‌ని చేసింది సుకుమార్. ఈ రోజు నేను సక్సెస్‌ఫుల్ హీరోగా ఉన్నానంటే కారణం సుకుమార్. నా ఎదుగుదలకు కారణం ఆయనే. ఇంత వేడుక జరుగుతున్నా ఆయన రాలేదు. ఇంకా సినిమా పనుల్లోనే బిజీగా ఉన్నారు. ఇన్ని డబ్బులొస్తాయి. ఇంత పేరొస్తుంది అని లెక్కలేసుకొని చేసిన సినిమా కాదది. ప్రేక్షకులకు ఓ బెస్ట్ ఇవ్వాలి, గొప్ప ఎక్స్‌పీరియన్స్ ఇవ్వాలి అని చేసిన సినిమా. 'పుష్ప2' బిగ్గెస్ట్ ఇండియన్ సినిమా అయ్యిందంటే కారణం మీ ఆదరణే.' అని అల్లు అర్జున్ అన్నారు. ఆయన కథానాయకుడిగా రూపొందిన చిత్రం 'పుష్ప 2'. బ్లాక్‌బస్టర్ 'పుష్ప'కు సీక్వెల్‌గా సుకుమార్ దర్శకత్వంలో మైత్రీ మూవీమేకర్స్ పతాకంపై నవీన్ యర్నేని, యలమంచిలి రవిశంకర్ నిర్మించిన ఈ చిత్రం డిసెంబర్ 5న విడుదల కానుంది. దేశంలోని ప్రధాన నగరాల్లో ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్లను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ముంబయ్‌లో జరిగిన గ్రాండ్ ఈవెంట్‌లో బన్నీ మాట్లాడారు. అయిదేళ్ల ప్రయాణం 'పుష్ప'తో స్పెషల్ బాండింగ్ ఏర్పడేలా చేసిందని, బన్నీకి జోడీగా నటించడం, సుకుమార్ లాంటి జీనియస్‌తో పనిచేయడం గొప్ప అనుభవమని కథానాయిక రష్మిక మందన్నా తెలిపారు.



# వడ్డీతో సహా వస్తుంది.. గుర్తు పెట్టుకో

## -నయన

దక్షిణాది సినీరంగంలో నయనతార–ధనుష్ మధ్య నెలకొన్న వివాదం హాట్‌టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే నయనతార జీవితం ఆధారంగా రూపొందించిన 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' డాక్యుమెంటరీ విషయంలో మొదలైన వివాదం మరింత జటిలంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కర్మ సిద్ధాంతాన్ని ఉదహరిస్తూ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో నయనతార పెట్టిన పోస్ట్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. 'కర్మ సిద్ధాంతం ఏం చెబుతుందంటే.. అబద్ధాలతో పక్కవారి జీవితాన్ని నువ్వు ధ్వంసం చేస్తే.. దానిని ఓ అప్పుగా భావించు. అది సరైన సమయంలో వడ్డీతో సహా నీ దగ్గరకే వస్తుంది' అంటూ నయనతార తన పోస్ట్‌లో పేర్కొంది. ధనుష్‌ను ఉద్దేశించే ఆమె ఈ పోస్ట్‌ను పెట్టిందని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. ఇక ధనుష్–నయనతార వివాదం పూర్వపరాల్లోకి వెళితే.. 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' డాక్యుమెంటరీలో నయనతార నటించిన 'నానుమ్ రౌడీ దాన్' సినిమా వీడియోలను కొన్నింటిని వాడుకున్నారు. ఈ సినిమా సమయంలో దర్శకుడు విఘ్నేష్‌శివన్‌తో ప్రేమలో పడింది నయనతార. అందుకే సినిమా క్లిప్స్‌ను తన డాక్యుమెంటరీలో ఉపయోగించుకోవాలని భావించింది నయనతార. అందుకు చిత్ర నిర్మాత ధనుష్ నుంచి అనుమతి లభించలేదు. మూడు సెకన్ల పాటు వాడిన వీడియో క్లిప్‌ను తీసివేయాలని, లేకుంటే పరిహారంగా 10కోట్లు చెల్లించాలని నయనతారకు ధనుష్ లీగల్ నోటీసులు పంపించాడు. దీనితో ఆగ్రహం చెందిన నయనతార.. ధనుష్ తీరును తప్పుబడుతూ ఓ బహిరంగ లేఖను విడుదల చేసింది. అక్కడ మొదలైన వివాదం ధనుష్ వరుసగా ఇస్తున్న కోర్టు నోటీసులతో ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో పరోక్షంగా ధనుష్‌ను ఉద్దేశించి నయన్ ఈ పోస్ట్ పెట్టిందని చెన్నై సినీ వర్గాల్లో చర్చ జరుగుతున్నది.

# ఓటీటీలోకి మట్కా

విడుదలై నెల కూడా కాకుండానే ఓటీటీలోకి రాబోతుంది వరుణ్ తేజ్ మట్కా మూవీ. వరుణ్ కెరీర్‌లో బిగ్గెస్ట్ డిజాస్టర్‌గా నిలిచిన ఈ సినిమా తాజాగా ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. మెగా హీరో వరుణ్ తేజ్‌కి ఈ మధ్య అసలు కలిసి రావాట్లేదన్న విషయం తెలిసిందే. అప్పుడెప్పుడో ఫిదా, తొలిప్రేమ సినిమాలతో సాలిడ్ హిట్లు అందుకున్న ఈ కుర్ర హీరో కెరీర్ గ్రాఫ్ సడన్‌గా పడిపోయింది. ఆపరేషన్ వాలంటైన్, గాండీవ ధారి అర్జున, గని సినిమాలతో వరుస డిజాస్టర్‌లను అందుకున్నాడు. ఇప్పుడు మట్కా సినిమాతో తాజాగా మరో డిజాస్టర్‌ను ఖాతాలో వేసుకున్నాడు. ఈ సినిమా ఎంతటి పరజయం అందుకుంది అంటూ కనీసం పెట్టిన బడ్జెట్ కూడా రాకపోవడం విశేషం. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ సినిమా డిసెంబర్ 05 నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కానున్నట్లు వెల్లడించింది. పలాస 1978 సినిమాతో హిట్ అందుకున్న కరుణ కుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. విజేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి ఈ సినిమాను నిర్మించారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటించింది.






Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana

**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**